teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 405 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 18 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఎక్సైజ్‌శాఖలో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు

### 116 సూపర్ న్యూమరరీ పోస్టుల మంజూరు

### శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లను ఈ పోస్టుల్లో నియమించే అవకాశం




హైదరాబాద్, జూన్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఎక్సైజ్‌శాఖలో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. అకాడమీలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్ల పోస్టులకు సంబంధించి మొత్తం 116 సూపర్ న్యూమరరీ పోస్టులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం తెలంగాణ ఎక్సైజ్ అకాడమీలో ఆరు నెలల శిక్షణలో ఉన్న

మిగతా 2 లో



## ఖైరతాబాద్ గణపతి విగ్రహ పనులు ప్రారంభం

### కర్రపూజతో ప్రారంభమైన మహా గణపతి పనులు

హైదరాబాద్, జూన్ 17 (తీన్మార్ న్యూస్): ప్రతిఏటా ఖైరతాబాద్ లో జరిగే గణపతి ఉత్సవాలు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. ఈసారి జరపబోయే గణేష్ విగ్రహ ప్రతిష్ఠకు సోమవారం నుంచి మహా గణపతి పనులు కర్రపూజ చేసి ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నిర్మల ఏకాదశి రోజున ఖైరతాబాద్ గణపతి ఉత్సవ కమిటి

మిగతా 2 లో

# ఉద్యోగాల భర్తీపై "పదవీ విరమణ" ప్రభావం

### సర్వీసులోనే కొనసాగుతున్న 80 శాతం రిటైర్డ్ ఉద్యోగులు

### ప్రమోషన్లకు ఇబ్బందులు పడుతున్న కిందిస్థాయి ఉద్యోగులు

### ఖాళీ కాని స్థానాలతో నిరుద్యోగులకు మిగులేది నిట్టూర్పే..

### ప్రతి ఏటా బదిలీలు పూర్తి చేయాలని ఉద్యోగ సంఘాల డిమాండ్

నీళ్లు, నిధులు, నియామకాలపై ఆధారపడి తెలంగాణ ఉద్యమం సాగింది. కాగా తెలంగాణలో నియామకాల విషయానికి వస్తే.. ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసులు ముగిసి రిటైర్డ్ అయినప్పటికీ చాలా మంది ఇంకా వారి వారి స్థానాల్లోనే కొనసాగుతున్నారు. ఈ కారణంగా కింది స్థాయి ఉద్యోగులకు ప్రమోషన్లు లేక.. అక్కడ ఆ స్థానం ఖాళీ కాక కొత్త వారికి అవకాశం లేక పోతోంది. అయితే ఇలాంటి విషయాలపై ఉద్యోగుల సమస్యలను పాలకులు పట్టించుకోలేదనే అభిప్రాయాలు ఉద్యోగ సంఘాల నేతల్లో ఉన్నాయి. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై ఫోకస్ పెట్టాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు.



తెలంగాణ బ్యూరో, జూన్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో రిటైరైన ఉద్యోగుల్లో దాదాపు 80 శాతం మంది సర్వీసులో కొనసాగుతున్నారు. దాంతో కింది ఉద్యోగులకు ప్రమోషన్లు కష్టతరం అవుతున్నది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి 2023, డిసెంబర్ లో బాధ్యతలు చేపట్టగా, ఎన్నికల సమయంలో హామీ మేరకు కొత్త ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కోసం ఆయన ప్రభుత్వ శాఖల సర్వేకు ఆదేశించారు. ఈ క్రమంలోనే

మిగతా 2 లో




## న్యూ జల్‌పైగురిలో రైలు ప్రమాదం

### 4 మృతి చెందగా దాదాపు 200 మంది ప్రయాణికులు గాయాలు

### సంఘటన స్థలం నుండి వైరల్ అవుతున్న వీడియో

పశ్చిమ బెంగాల్‌లోని న్యూ జల్‌పైగురిలో రైలు ప్రమాదం జరిగింది. ఇక్కడ కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా దాదాపు 200 మంది ప్రయాణికులు గాయపడినట్లు సమాచారం.

న్యూ ఢిల్లీ, జూన్ 17 (తీన్మార్ న్యూస్): కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ సీల్దా వైపు వెళుతోంది. అంతలో వెనుక నుంచి గూడ్స్ రైలు ఢీకొంది. దీంతో ప్యాసింజర్ రైలులోని మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ప్రమాదంలో ఇంకా చాలా మంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కతిహార్ డివిజన్‌లోని రంగపాణి-నిజ్‌బారి స్టేషన్‌ల మధ్య స్టేషన్‌లో నిలబడిన కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు వెనుక నుంచి ఢీకొట్టింది. కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. తోపు బలంగా ఉండడంతో ఒక బోగీ మరో బోగీపైకి ఎక్కింది. ఈ ఘటన

మిగతా 2 లో




## పార్టీ మార్పుపై మాజీ మంత్రి హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

### మారబోతున్నట్లుగా జరుగుతున్న ప్రచారంపై స్పందించిన హరీష్ రావు

హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తాను పార్టీ మారబోతున్నట్లుగా జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం

మిగతా 2 లో



## 4 రాష్ట్రాలకు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లను నియామకం

### త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జమ్మూకశ్మీర్ బాధ్యతలు

.. వివరాలు 2లో



## మహిళా శక్తి పేరుతో కొత్త ప్రోగ్రామ్‌పై సర్కార్ కసరత్తు

### డెయిరీ, పౌల్ట్రీ, క్యాంటీన్ల ఏర్పాటుకూ అవకాశం

### గైడ్ లైన్స్ ఖరారు చేస్తున్న అధికారులు

తెలంగాణ బ్యూరో, జూన్ 17 (తీన్మార్ న్యూస్): మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి పేరుతో మరో కొత్త ప్రోగ్రామ్‌కు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని సుమారు 64 లక్షల మంది స్వయం సహాయక బృందాల సభ్యులకు మరిన్ని బాధ్యతలు అప్పగించి వారికి ఆర్థికంగా చేయూతనివ్వాలని నిర్ణయించింది. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజ్ సౌకర్యం ఉన్నా గత ప్రభుత్వంలో పట్టించుకోకపోవడంతో వడ్డీలేని రుణాలు అనుకున్నంత స్థాయిలో ఇవ్వలేదు. బ్రాండింగ్, ప్యాకేజింగ్ వంటి అంశాల్లో అవకాశాలు ఉన్నా ప్రోత్సాహం లేకపోవడంతో మార్కెట్ లో పోటీని తట్టుకొని నిలబడలేకపోయాయి. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలకు చేయూతనివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2 లో



## గర్భిణికి ఆర్టీసీ మహిళ సిబ్బంది డెలివరీపై సీఎం రేవంత్ ట్వీట్

### కాన్పు చేసి మానవత్వం చాటుకున్న సిబ్బందికి అభినందనలు

కరీంనగర్, జూన్ 17 (తీన్మార్ న్యూస్): కరీంనగర్ బస్టాండ్‌లో చీరలను అడ్డుగా కట్టి గర్భిణికి ఆర్టీసీ మహిళ సిబ్బంది డెలివరీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. కరీంనగర్ బస్‌స్టేషన్ లో గర్భిణికి కాన్పు చేసి మానవత్వం చాటుకున్న టీజీఎస్‌ఆర్టీసీ మహిళా సిబ్బందికి నా అభినందనలు. మీరు సకాలంలో స్పందించడం వల్ల తల్లి

మిగతా 2 లో



## రాష్ట్రంలో మైన్స్ వేలంకు కేంద్రం డెడ్ లైన్

### జూన్ 30 వరకు మైన్స్ వేలం వేయాలని సూచనలు

### లేదంటే మేమే రంగంలోకి దిగాల్సి ఉంటుందని లేఖ హెచ్చరికలు

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి డెడ్ లైన్ ఇచ్చింది. జూన్ 30 వరకు మైన్స్ వేలం వేయాలని సూచించింది. లేదంటే మేమే రంగంలోకి దిగాల్సి ఉంటుందని లేఖ ద్వారా హెచ్చరించింది. తొమ్మిదేళ్ల నుండి తెలంగాణ ప్రభుత్వం కనీసం ఒక్క మినరల్ బ్లాక్ కి కూడా ఆక్షన్ నిర్వహించలేదని కేంద్ర గనుల శాఖ వెల్లడించింది.

తెలంగాణ బ్యూరో, జూన్ 17 (తీన్మార్ న్యూస్): జూన్ 30 వరకు కనీసం ఆరు బ్లాకులైనా వేలం వేయాలని ఆదేశించింది. ఇప్పటికే ప్రభుత్వానికి 11 బ్లాకుల జియలాజికల్ రిపోర్ట్ పంపినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. కాగా, వీటిలో ఐదు ఇనుప ఖనిజం బ్లాకులు, ఐదు సున్నపురాయి బ్లాకులు, ఒక మాంగనీస్ బ్లాకు ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే కేంద్ర గనుల శాఖ తెలంగాణ ప్రభుత్వానికి పలుసార్లు వేలం వేయమని గుర్తు చేసినప్పటికీ ఒక్క బ్లాకుని కూడా వేయలేదు. దీంతో

మిగతా 2 లో




## గ్రూప్ 4కు ఎంపికైన అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక ప్రకటన

### జూన్ 20 నుండి ఆగస్టు 21 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

హైదరాబాద్, జూన్ 17 (తీన్మార్ న్యూస్): గ్రూప్ 4కు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కీలక అప్డేట్ ఇచ్చింది. జూన్ 20వ తేదీ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు గ్రూప్ 4 పోస్టులకు

మిగతా 2 లో

## డబుల్ బెడ్ రూమ్‌ల హక్కు పత్రాలకోసం ధర్నా

### ఇళ్లు కేటాయించి నెలలు గడుస్తున్నా హక్కు పత్రాల జాడలేదు

### ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ హామీతో విరమించుకున్న ధర్నా




భూపాలపల్లి, జూన్ 17 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించి దాదాపు 8 నెలలు కావస్తున్నా ఇంకా హక్కు పత్రాలను లబ్ధిదారులకు ఇవ్వలేదని గత వారం రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను కనీసం ఏ అధికారి పట్టించుకోవడం

మిగతా 2 లో




## వివిధ రాష్ట్రాల్లో గవర్నర్ల మార్పుకు రంగం సిద్ధం

### గవర్నర్ల మార్పులు చేర్పులపై దృష్టి సారించిన కేంద్రం

### తెలంగాణ గవర్నర్ గా పరిశీలనలో అశ్వినీ కుమార్ చౌబే పేరు

2



## మిషన్‌భగీరథ స్కీమ్‌లో లోపాలు

### క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులకు రాష్ట్ర సర్కారు సర్వే

### రాష్ట్రంలో 12,769 గ్రామాల్లో ప్రత్యేక బృందాల ఏర్పాటు

తెలంగాణ బ్యూరో, జూన్ 17 (తీన్మార్ న్యూస్): మిషన్‌భగీరథ స్కీమ్‌లో లోపాలు, క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు రాష్ట్ర సర్కారు సర్వే చేపడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అధికారుల బృందాలు

మిగతా 2 లో

# న్యూ జల్‌పైగురిలో రైలు ప్రమాదం



**మొదటి పేజీ తరువాయి**

సమాచారంతో కతిహార్ రైల్వే డివిజన్‌లో కలకలం రేగింది. రైల్వే అధికారులు సహాయ రైలు, మెడికల్ వ్యాన్‌తో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనలో నలుగురు చనిపోగా 200 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనలో ఇంకెంత మంది చనిపోయారో అధికారికంగా ధృవీకరించలేదు. కాని సంఘటన స్థలం నుండి వీడియో వైరల్ అవుతోంది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య స్పష్టంగా తెలియరాలేదు. ఈ ప్రమాదంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. డార్జిలింగ్ జిల్లాలో జరిగిన రైలు ప్రమాద వార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. కంజన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌ను వెనుక నుంచి గూడ్స్ రైలు ఢీకొన్నట్లు సమాచారం. జిల్లా మేజిస్ట్రేట్, వైద్యులు, అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## ఖైరతాబాద్ గణపతి విగ్రహ పనులు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

కర్ర పూజ నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మహా గణపతి విగ్రహ ఎత్తు 70 అడుగులుగా నిర్ణయించారు.:11రోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే దానం అన్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలీస్ భద్రత పెంపు విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, అన్నీ శాఖల సమన్వయంతో ఉత్సవాలు చేస్తామని ఆయన అన్నారు. విగ్రహ పనులు ప్రారంభించడానికి సోమవారం కర్రపూజ కార్యక్రమం నిర్వహించారు.

## పార్టీ మార్పుపై మాజీ మంత్రి హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**

మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అనంతరం పార్టీ మారనున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. సోషల్ మీడియాతో పాటు బ్రేకింగ్స్, వ్యూవ్స్ కోసం పలు మీడియా సంస్థలు తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. తాను కాంగ్రెస్‌లోకి చేరుతున్నట్లుగా కొందరు రాస్తే బీజేపీలో చేరబోతున్నట్లుగా మరికొందరు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాబోతున్నానంటూ ఇంకొందరు తమకు నచ్చినట్లుగా రాసుకుంటూ వెళ్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇలాంటి వార్తల కారణంగా నేతల క్రెడిబిలిటీ దెబ్బతింటుందని ఇకపై తన విషయంలో తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మానాలని ఆయన హితవు పలికారు. తన క్రెడిబిలిటిని, పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు. ఏదైనా ఉంటే తనతో మాట్లాడి నిజానిజాలు తెలుసుకున్న తర్వాతే వార్తలు రాయాలని సూచించారు.

## 4 రాష్ట్రాలకు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లను నియామకం

న్యూ ఢిల్లీ, జూన్ 17 (తీన్మార్ న్యూస్): త్వరలో ఎన్నికలు జరగనున్న 4 రాష్ట్రాలకు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జమ్మూకశ్మీర్ బాధ్యతలు అప్పగించింది. ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ దేవ్-హరియాణా, అశ్వినీ వైష్ణవ్, భూపేంద్రయాదవ్- మహారాష్ట్ర, శివరాజ్ సింగ్ చౌహాన్, హిమంత బిస్వశర్మను ఝార్ఖండ్ ఇన్‌ఛార్జ్‌లుగా నియమిస్తున్నట్లు ప్రకటించింది. మహారాష్ట్ర, హరియాణా, ఝార్ఖండ్‌లలో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతలో భాగంగా గెలుపే లక్ష్యంగా బీజేపీ ఇన్‌ఛార్జిలను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది చివర్లో నాలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఆయా రాష్ట్రాలకు పార్టీ అధిష్టానం ఇంఛార్జిలను నియమించింది.

## గ్రూప్ 4కు ఎంపికైన అభ్యర్థులకు టీజీపీఎస్సీ కీలక ప్రకటన

**మొదటి పేజీ తరువాయి**

ఎంపిక అయిన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని ప్రకటించింది. ఈ మేరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యుల్ కమిషన్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫీస్ తో పాటు తెలుగు యూనివర్సిటీలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉంటుందని అధికారులు తెలిపారు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో 8 వేల 180 గ్రూప్-4 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. మెరిట్ జాబితా ప్రకారం 8 వేల130 పోస్టులకు 1: 3 నిష్పత్తిలో అభ్యర్థుల్ని ఎంపిక చేశారు. ఒక్కో పోస్టుకు ముగ్గురు పోటీ పడతున్నారు. గ్రూప్-4 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో పిలవనున్నారు. అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లు సిద్ధం చేసుకొని పెట్టుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది. కమ్యూనిటీ, నాన్ క్రిమిలేయర్, స్టడీ సర్టిఫికేట్స్(1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు), రిజర్వేషన్ కలిగి ఉంటే దానికి సంబంధించిన సర్టిఫికెట్లు, ఏజ్ రిలాక్సేషన్, క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచిచింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో ఏ సర్టిఫికెట్ లేకున్నా రిజెక్ట్ అవుతారని తెలిపింది.

## రాష్ట్రంలో మైన్స్ వేలంకు కేంద్రం డెడ్ లైన్

**మొదటి పేజీ తరువాయి**

జూన్ నెలాఖరులోగా కనీసం ఆరు బ్లాకులకు ఆక్షన్ నిర్వహించాలని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ సూచించింది. అలా జరగకుంటే ఆ ప్రక్రియను కేంద్రమే నిర్వహిస్తుందని లేఖలో వార్నింగ్ ఇచ్చింది. కాగా, 2015లో మినరల్ బ్లాకుల వేలం ప్రక్రియ ప్రారంభమైంది. 2021లో నిబంధనలు సవరించగా ఆ నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన డెడ్ లైన్ లోపు వేలం ప్రక్రియని పూర్తి చేయాల్సి ఉంటుంది. అలా చేయనట్లయితే వేలం నిర్వహించే అధికారం కేంద్రం చేతుల్లోకి వెళ్తుంది. ఈ విధానం అమల్లోకి వచ్చిన నాటి నుంచి దేశంలోని 354 ప్రధాన మినరల్ బ్లాకులను వేలం వేశారు. 48 చోట్ల ఉత్పత్తి కూడా ప్రారంభమైంది. దీంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదాయం పెరిగింది. తెలంగాణలో మేజర్, మైనర్ మినరల్ బ్లాకులను వేలం పద్ధతిలో కేటాయించేందుకు గనులశాఖ సిద్ధమైందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు ఈమధ్యనే వెల్లడించాయి. ఖనిజాల వారీగా ప్రతిపాదనల్ని ప్రభుత్వానికి పంపినట్లు తెలిపాయి. ఇందులో 3 సున్నపురాయి బ్లాకులు కాగా, మరో 12 చిన్నతరహా ఖనిజాలని సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం రాగానే వేలం ప్రక్రియను ప్రారంభించాలని మంత్రిత్వ శాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేలంలో అర్హత సాధించిన వారికి ఆయా గనుల్ని 20 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వనున్నట్లు సమాచారం.

## గర్భిణికి ఆర్టీసీ మహిళ సిబ్బంది డెలివరీపై సీఎం రేవంత్ ట్వీట్

**మొదటి పేజీ తరువాయి**

బిడ్డ క్షేమంగా ఉన్నారు. విధి నిర్వహణలో కూడా మీరు ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు.

**పరిమళించిన మానవత్వం : సజ్జనార్**


మరోవైపు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సైతం ఈ ఘటనపై స్పందించారు. పరిమళించిన మానవత్వం అంటూ తాజాగా ట్వీట్ చేశారు. కరీంనగర్ బస్ స్టేషన్ లో నిండు చూలాలికి కాన్పు చేసిన టీజీఎస్ ఆర్టీసీ మహిళా సిబ్బంది మానవత్వం అభినందనీయం. మీరు సకాలంలో స్పందించి డెలివరీ చేయడం వల్లే తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడం లోనే కాదు మానవత్వం చాటుకోవడంలోనూ మేం ముందు ఉంటామని ఆర్టీసీ సిబ్బంది మరోసారి నిరూపించారని హర్షం వ్యక్తంచేశారు.

# ఉద్యోగాల భర్తీపై "పదవీ విరమణ" ఉద్యోగుల ప్రభావం

**మొదటి పేజీ తరువాయి**

పలు శాఖల్లో రిటైర్డ్ ఉద్యోగులనే కొనసాగిస్తున్నట్టుగా గుర్తించారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల్లో 20 శాతం మంది విధులకు దూరంగా ఉన్నారు. మిగిలిన 80 శాతం మంది వివిధ హోదాల్లో ఆయా శాఖల్లోనే కొనసాగుతున్నారు. రిటైరైన హోదాల్లోనే విధులు నిర్వహిస్తున్నందున కిందిస్థాయి ఉద్యోగుల ప్రమోషన్లకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వైద్య, ఆరోగ్యశాఖ, ఇరిగేషన్, విద్యాశాఖ, రోడ్లు, భవనాలు, పౌరసరఫరాల శాఖల్లో రిటైర్డ్ ఉద్యోగులను కొనసాగిస్తున్నారు. మున్సిపల్ శాఖలో 180, విద్యాశాఖలో 88, రోడ్లు, భవనాల శాఖలో 80, పౌరసరఫరాల శాఖలో 75, ఇరిగేషన్ లో 70 మంది పనిచేస్తున్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులను తిరిగి అదే స్థానంలో కొనసాగించడం కొత్త ఉద్యోగుల భర్తీపై ప్రభావం చూపుతుంది. ఒక్క రిటైర్డ్ ఉద్యోగిని కొనసాగించడం నలుగురు ఉద్యోగులపై ప్రభావం చూపుతుంది. అంతేకాదు వందల మంది ఉద్యోగులు ప్రమోషన్లు లేకుండానే రిటైరైన పరిస్థితి నెలకొంది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ కారణంగా ఈ నాలుగైదు నెలల్లోనే చాలా మంది ఉద్యోగులు ప్రమోషన్లు లేకుండానే రిటైరయ్యారు. ప్రమోషన్లు లేని కారణంగా ఆయా శాఖల్లో ఖాళీలు ఏర్పడడం లేదని టీజీఓ నేత ప్రతాప్ చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగులను కొనసాగించే








పద్ధతికి తాము వ్యతిరేకమన్నారు. ఒక్క రోజు రిటైర్డ్ ఉద్యోగి సేవలు ఉపయోగించుకున్నా ఉద్యోగుల ప్రమోషన్లపై ప్రభావం ఉంటుంది. కొన్ని శాఖల్లో ఏళ్ల తరబడి రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వం కొనసాగిస్తుంది. కొన్ని శాఖల్లో 10 ఏళ్ల పాటు రిటైర్డ్ ఉద్యోగుల సేవలను ఉపయోగించుకుంటుంది. ఒక శాఖలో ఓ మహిళా అధికారి రిటైరైన తరువాత 10 ఏళ్లకు పైగా పని చేస్తున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వాడుకోవాలంటే ప్రైవేట్ గా వారి సేవలను ఉపయోగించుకోవాలని టీజీఓ నేత ప్రతాప్ ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగుల సమస్యపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేసింది. 317 జీవో సహా ఇతర సమస్యలపై శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహలతో కేబినెట్ సబ్ కమిటి ఏర్పాటు చేసింది ప్రభుత్వం. 317 జీవో విషయమై ఉద్యోగుల సమస్యలపై ఈ కమిటీ పనిచేస్తుంది. జి. చిన్నారెడ్డి, కోదండరామ్, ఐఎఎస్ అధికారి దివ్యలతో మరో కమిటీని కూడ రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఉద్యోగుల డిమాండ్లపై ఈ కమిటీ చర్చించనుంది. ప్రతి ఏటా సాధారణ బదిలీలు పూర్తి చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు కోరుతున్నారు. మంత్రుల కమిటీతో పాటు చిన్నారెడ్డి కమిటీల రిపోర్టు ఆధారంగా తమ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని ఉద్యోగ సంఘాల నేతలు తెలుపుతున్నారు.

## మహిళా శక్తి పేరుతో కొత్త ప్రోగ్రామ్ పై సర్కార్ కసరత్తు

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయించినట్టు తెలిసింది. రాష్ట్రంలో దాదాపు 1,050 మీసేవ కేంద్రాలు, ఆధార్ కేంద్రాల అవసరం ఉందని ప్రభుత్వానికి అధికారులు రిపోర్ట్ ఇచ్చారు. వీటిని మహిళా సంఘాలకు ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించినట్టు సమాచారం. స్వయం సహాయక సంఘాలలోని మహిళల శక్తి సామర్థ్యాలను వెలికి తీసి వ్యాపారాలు స్థాపించి టార్గెట్లు చేరుకోవడం, ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించే ప్రధాన ఉద్దేశంతో మహిళా శక్తి ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. మహిళా సంఘాల సభ్యుల సంఖ్యను వచ్చే ఐదేండ్లలో 63 లక్షల నుంచి కోటి వరకు పెంచాలని ఈ ఏడాది మార్చిలో మహిళా సంఘాలతో జరిగిన పబ్లిక్ మీటింగ్ లో సీఎం స్పష్టం చేశారు. మహిళలు చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టేలా ఎంకరేజ్ చేసి ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయటమే మహిళ శక్తి ప్రధాన ఉద్దేశాలుగా ఉన్నాయి. ఈ ప్రోగ్రామ్ కు తగిన గైడ్ లైన్స్ ను స్త్రీనిధి, సెర్ప్ అధికారులు రెడీ చేస్తున్నారు. త్వరలో మంత్రి సీతక్కకు, సీఎంకు గైడ్ లైన్స్ ను అందజేయనున్నారు.

**మూడు రంగాలు ఎంపిక**

మహిళా శక్తి ప్రోగ్రామ్‌లో ప్రధానంగా ప్రొడక్షన్, ట్రేడింగ్, సర్వీసెస్ అనే మూడు రంగాల్లో సంఘాలను ప్రోత్సహించాలని సర్కారు



భావిస్తోంది. ప్రొడక్షన్ లో భాగంగా పౌల్ట్రీ, పాడి పశువులు, డెయిరీ యూనిట్లు, ఫిషరీస్, చేనేత వస్త్రాల తయారీ, హస్తకళలు, యూనిఫాంలు కుట్టడం వంటి వాటిని ప్రభుత్వం ప్రోత్సహించనుంది. ఇటీవల సర్కారు విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు కుట్టే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించింది. వచ్చే ఏడాది నుంచి మరిన్ని బాధ్యతలు అప్పగించనుంది. ట్రేడింగ్ లో మినీ సోలార్ యూనిట్లు, మినీ సూపర్ మార్కెట్లు, జెనరిక్ మెడికల్ షాపులు, విత్తనాలు ఎరువుల షాపుల వంటివి కూడా ఏర్పాటు చేయించనున్నారు.

**టార్గెట్ రూ. లక్ష కోట్ల రుణాలు**

మహిళా సంఘాలకు ప్రభుత్వ సహకారంతో వచ్చే ఐదేండ్లలో బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా రూ. లక్ష కోట్ల రుణాలను అందించాలని ప్రభుత్వం టార్గెట్ గా నిర్ణయించింది. చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు పెట్టేందుకు ఇందులో రూ.25 వేల కోట్లు ఖర్చుచేసేలా ప్లాన్ చేస్తోంది. ఇందులో ఏటా 5 వేల గ్రామ సంఘాలకు రూ. కోటి చొప్పున రూ.5 వేల కోట్ల లోన్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలు అందజేయనున్నారు. అలాగే మహిళా సంఘాలు తయారు చేస్తున్న వస్తువులకు అమెజాన్, ఫ్లిప్ కార్ట్, బిగ్ బాస్కెట్ లాంటి ఈ- కామర్స్ సైట్లలో అందుబాటులో ఉంచడం, ట్రేడ్ ఎగ్జిబిషన్లలో పాల్గొనేలా ప్రోత్సహించడం వంటి నిర్ణయాలు అమలు చేయనున్నారు.

## ఎక్సైజ్‌శాఖలో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు

**మొదటి పేజీ తరువాయి**

కానిస్టేబుళ్లను ఈ పోస్టుల్లో నియమించే అవకాశం ఉంది. కాగా రాష్ట్రంలో 2022 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఎక్సైజ్‌శాఖలో 614 కానిస్టేబుళ్ల పోస్టులకు నియామకాలు చేపట్టిన సంగతి తెలిసిందే. అంతకన్నా ముందు ఏడాదే ఎక్సైజ్‌శాఖలో జరిగిన పునర్విభజన ప్రకారం కొత్తగా 14 ఠాణాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ అయ్యింది. వీటిల్లో పనిచేసేందుకు వీలుగా 614 పోస్టులకు ఎంపిక ప్రక్రియ చేపట్టారు. అయితే ఇప్పటివరకు కొత్తగా ప్రకటించిన ఎక్సైజ్ ఠాణాలు ఏర్పాటు కాకపోవడంతో 614 పోస్టుల్లో 116 పోస్టులు ప్రస్తుతం అందుబాటులో లేకుండాపోయాయి. కంటిజియస్ డిస్ట్రిక్ట్-4లో 6 పోస్టులు, కంటిజియస్ డిస్ట్రిక్ట్-5లో 6 పోస్టులు, కంటిజియస్ డిస్ట్రిక్ట్-6లో 104 పోస్టులు అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలోనే ఈ పోస్టులను భర్తీ చేసేందుకు సూపర్‌న్యూమరరీ పోస్టుల్ని సృష్టించారు. అకాడమీలో ఉన్న కానిస్టేబుళ్ల శిక్షణ ప్రక్రియ పూర్తికాగానే ఈ పోస్టుల్లో వారిని పున రద్దవుతాయని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

## వివిధ రాష్ట్రాల్లో గవర్నర్ల మార్పుకు రంగం సిద్ధం

తెలంగాణ బ్యూరో, జూన్ 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణతో పాటు జాతీయ రాజకీయాల్లో సంచలన పరిణామాలు చోటు చేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. త్వరలోనే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల గవర్నర్లను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికలు ముగిసిపోవడం, కేంద్రంలో ఏర్పాటైన సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రాల గవర్నర్ల మార్పులు చేర్పులపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్ ను నిమమించనున్నట్లు సమాచారం. ప్రస్తుత ఇన్ చార్జ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్.. పుదుచ్చేరి, జార[illegible]ండ్ గవర్నర్‌గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే తెలంగాణకు కొత్త గవర్నర్ ను నియమించాలని కేంద్రం భావిస్తోంది. అయితే తెలంగాణ గవర్నర్ గా కేంద్ర మాజీ సివిల్ సప్లమ్ ఎన్విరాన్ మెంట్, ఫుడ్ కార్పొరేషన్ శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త గవర్నర్ అంశం హాట్ టాపిక్ గా మారింది. 1953 జనవరిలో బిహార్ లో జన్మించిన అశ్విని కుమార్ చౌబే ఆ రాష్ట్ర రాజకీయాల్లో నుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడిగా కొనసాగుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడు, నమ్మదగిన వ్యక్తి అనే పేరున్న అశ్విని కుమార్ గత ప్రభుత్వంలో మోడీ కేబినెట్ లో పని చేశారు. అయోధ్య రామ మందిరం నిర్మాణ ప్రక్రియలో కీలక అశ్విని కుమార్ కీల పాత్ర పోషించారు. అయితే తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా వ్యూహారచన చేస్తున్న బీజేపీ అందుకు అనుగుణంగా పావులు కదుపుతోంది. ఈ మేరకు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతంపై దృష్టి సారించి కాశాయపార్టీ ప్రభుత్వం రాజ్యంగబద్ధమైన పదవుల విషయంలోనూ జోరుపెంచినట్లు కనిపిస్తోంది. ఈ మేరకు ప్రస్తుతం ఇన్ చార్జి గవర్నర్ స్థానంలో మోడీకి అత్యంత నమ్మకస్తుడైన అశ్విని కుమార్ చౌబే పేరును గవర్నర్ గా పంపించాలని భావిస్తున్నారనే టాక్ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తగా మారింది.

# మిషన్‌భగీరథ స్కీమ్‌లో లోపాలు

**మొదటి పేజీ తరువాయి**



ఇంటింటికీ తిరుగుతూ వివరాలు సేకరిస్తున్నాయి. మరో వారంపాటు ఈ సర్వే సాగనుందని అధికారులు వెల్లడించారు. సర్వే పూర్తయ్యాక సమగ్ర రిపోర్ట్ విడుదల చేస్తామని చెబుతున్నారు. పక్కా సమాచారం తెలుసుకునేందుకు ఈ సర్వే బాధ్యతలను మిషన్ భగీరథ అధికారులకు కాకుండా వివిధ శాఖలకు చెందిన వారికి సర్కారు అప్పగించినట్టు తెలుస్తోంది. గ్రామ పంచాయతీల్లో రోజుకు 40 ఇండ్లలో ఉదయం, సాయంత్రం వేళ అధికారుల బృందాలు ఫీల్డ్‌సర్వే నిర్వహిస్తున్నాయి. ఈ సర్వే టీమ్ కు గ్రామాల్లోని పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది సహకరిస్తూ ఇంటింటి సర్వేలో పాల్గొంటున్నారు. టీమ్ లు ఇంటింటికీ వెళ్లి పలు ప్రశ్నలు అడుగుతూ వాటి వివరాలతోపాటు నల్లా వద్ద ఇంటి యజమాని ఫొటో తీసి యాప్ లో అప్ లోడ్ చేస్తున్నాయి.

స్కీమ్ ను సమర్థంగా నిర్వహించేందుకే సర్వే మిషన్ భగీరథ స్కీమ్‌లో లోపాలు గుర్తించి, వాటిని సవరించాలని, స్కీమ్‌ను సమర్థంగా నిర్వహించాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. అలాగే, ఈ స్కీమ్‌ను కేంద్ర ప్రభుత్వ జల్‌జీవన్ పథకంతో అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే అధికారుల బృందంతో ఫీల్డ్ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వే రిపోర్ట్‌ను కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్టు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి జల్ జీవన్ స్కీమ్ కింద వచ్చే నిధులను కూడా ఉపయోగించుకొని అవసరమున్నచోట కొత్తగా పంప్ హౌస్ లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాలని సర్కారు భావిస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికభారం తగ్గనుందని అధికారులు చెబుతున్నారు.

**స్కీమ్ నిర్వహణ జీపీలకు శరవేగంగా రిపేర్లు**

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిషన్ భగీరథ స్కీమ్ అమలును గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ఇందులో భాగంగా గత 7 నెలలుగా నల్లాలు, మోటార్లు, పంప్ హౌస్ లు, ఓవర్ హెడ్ ట్యాంక్ లు ఇలా అన్నింటిని శర వేగంగా రిపేర్ చేస్తున్నారు. ఇప్పటివరకూ మొత్తం19 వేల నల్లాలు రిపేర్ చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ స్కీమ్ పై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టడంతో ప్రిన్సిపల్ సెక్రటరీ, ఈఎన్సీ నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నిత్యం అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ స్కీమ్ అమలును తెలుసుకుంటూ ప్రభుత్వానికి రిపోర్టులు అందజేస్తున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ల హక్కు పత్రాలకోసం ధర్నా

**మొదటి పేజీ తరువాయి**

లేదు అని భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో వారికి మద్దతుగా భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో గండ్ర జ్యోతి మాట్లాడుతూ కేసీఆర్ పేద కుటుంబాలకు ఒక్క నీడ కల్పించాలనే లక్ష్యంతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం చేపట్టడం జరిగింది. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వేశాలపల్లి, బాస్కర గడ్డలో దాదాపు 996 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించడం జరిగింది, గత ప్రభుత్వంలోని,మాజీ స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు ఇల్లందు క్లబ్ నందు మొదటి విడతగా దాదాపు 540 మంది లబ్ధిదారులను డ్రా పద్దతిలో అర్హులైన వారందరి మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమక్షంలో ఎంపిక చేసి వారికి హక్కు పత్రాలను అందించడం జరిగింది, అదే విధంగా రెండవ విడతలో 393 మంది లబ్ధిదారులను డ్రా పద్దతిలో ఎంపిక చేసి వారికి ఇళ్ళను కేటాయించడం జరిగింది. లబ్ధిదారులను ఎంపిక చేసి దాదాపు 8 నెలల గడుస్తున్నా ఇప్పటి వరకు ఇంటి హక్కు పత్రాలను ఇవ్వకుండా, పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల 3వ తేదీ లోగా లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు.


# కాంగ్రెస్ ఎమ్మెల్యే బక్రీద్ పోస్ట్‌కు గోషామహల్ ఎమ్మెల్యే డిమాండ్

### ఇవాళ బక్రీద్.. కానీ గోరక్షకులకు ఇది విషాద దినం:రాజాసింగ్

### హిందువులను అవమానించేలా ఉన్న పోస్ట్ ను డిలీట్ చేయాలని డిమాండ్

తెలంగాణ బ్యూరో, జూన్ 17 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ కు చెందిన తెలంగాణ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్టు వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. భువనగిరి ఎమ్మెల్యే అయిన అనిల్ కుమార్ బక్రీద్ సందర్భంగా ఓ పోస్టర్ రూపొందించి శుభాకాంక్షలు తెలిపారు. అందులో బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఓ ఆవు బొమ్మను ఆ పోస్టులో చేర్చడంతో హిందుత్వవాదులు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. గోషామహల్ కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ హిందువులను అవమానించేలా ఆ పోస్ట్ ఉందని వెంటనే డిలీట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇవాళ బక్రీద్. కానీ, గోరక్షకులకు ఇది విషాద దినం. దేశమంతా మేము బాధలో ఉంటే.. కాంగ్రెస్ ఎమ్మెల్యే బక్రీద్ శుభాకాంక్షలు అని ఓ పోస్టు పెట్టారు. శుభాకాంక్షలు చెబితే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, ఆ పోస్టులో ఒక ఆవును ప్రతిబింబిస్తూ డిజైన్ చేశారు. ఆ ఆవుపై దర్గా బొమ్మను



రూపొందించారు. గోవును ఆ పోస్టులో చేర్చి హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. హిందువులు, ముస్లిల ఓట్లతోనే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. కానీ, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఇలాంటి పోస్టులు చేయడం కరెక్టు కాదు. దయచేసి ఆ సోషల్ మీడియా పోస్టును సదరు ఎమ్మెల్యే తొలగించేలా చర్యలు తీసుకోవాలని రాజా సింగ్ డిమాండ్ చేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# 'తెర'చాటు నేరాలు

కన్నడ అగ్ర సినీ నటుల్లో ఒకరైన దర్శన్ అకస్మాత్తుగా అరెస్టు కావడం, ఒక అభిమాని దారుణ హత్యలో అతని ప్రత్యక్ష ప్రమేయాన్ని ధ్రువపరుస్తూ ఒకటొకటిగా వాస్తవాలు వెలుగుచూస్తుండటం ఒక్క కన్నడ చిత్రసీమనే కాకుండా, యావత్తు భారత సినీ జగత్తునే కలవరపరుస్తున్నాయి. దర్శన్ నిన్న మొన్న సినీ రంగ ప్రవేశం చేసిన చిన్న నటుడేమీ కాదు. రెండు దశాబ్దాలుగా కన్నడ నటుడిగా, అగ్రహీరోల్లో ఒకడిగా చెలామణీ అవుతున్నారు. ఒకప్పుడు కన్నడ సినిమాల్లో నటించిన తన తండ్రి శ్రీనివాస్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని దర్శన్ సినిమాల్లోకి వచ్చారు. తాజాగా తన అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో ఇరుక్కుని జైలు పాలయ్యారు. ముప్పైమూడేళ్ల రేణుకాస్వామి దర్శన్‌కు కరడుగట్టిన అభిమాని. తనతో దర్శన్‌కు పదేళ్లుగా ఉన్న సాన్నిహిత్యాన్ని పవిత్రగౌడ అనే నటి సోషల్ మీడియా వేదికగా బయటపెట్టడం రేణుకాస్వామికి ఆగ్రహం తెప్పించింది. దర్శన్ వైవాహిక జీవితంలో పవిత్ర నిప్పులు పోస్తోందన్న కోపంతో ఆమెపై రేణుకాస్వామి అసభ్యకరమైన పోస్టులు పెట్టడం దర్శన్ ఆగ్రహానికి కారణమైంది. పవిత్ర ప్రోత్సాహంతో, మరికొందరు అభిమానుల సాయంతో రేణుకా స్వామిని దర్శన్ వేధించి, హింసించి చంపారన్నది పోలీసుల అభియోగం. ప్రజాబాహుళ్యంలో పేరున్న నటుడిగా చెలామణీ అవుతూ, పది మందికీ ఆదర్శంగా ఉండవలసిన దర్శన్ గతంలోనూ అనేక వివాదాలకు కేంద్రబిందువుగా ఉండటం గమనార్హం. పదేళ్ల క్రితం దర్శన్ పై ఆయన భార్య స్వయంగా గృహహింస కేసు పెట్టారు. అంతేకాదు, తనపై హత్యాయత్నం కూడా చేశారని ఆమె ఆరోపించారు. ఈ కేసులో దర్శన్ అరెస్టయి, బెయిల్ పై విడుదలయ్యారు. గత ఏడాది తన పొరుగింటి మహిళపై పెంపుడు కుక్కలను ఉసిగొల్పారని దర్శన్ పై కేసు నమోదైంది. ఆ మధ్య దర్శన్ ఫామ్ హౌస్ లోంచి అటవీశాఖాధికారులు నాలుగు అడవి బాతులను స్వాధీనం చేసుకున్నారట. వన్యమృగ సంరక్షణ చట్టం ప్రకారం వీటిని నిర్బంధించి ఉంచడం నేరం. మైసూర్‌లో ఓ స్టార్ హోటల్లో వెయిటర్ పై దాడి చేసిన కేసులోనూ ఆయన నిందితుడు. ఇక దర్శన్ అండ్ కో చేతిలో కన్నుమూసిన రేణుకాస్వామి విషయానికొస్తే, అతను ఓ మందుల దుకాణంలో పనిచేసే సాదాసీదా వ్యక్తి. తాను ఎంతగానో అభిమానించే హీరో దర్శన్ కుటుంబంలో గొడవలు రేకెత్తిస్తోందనే ఆగ్రహంతోనే అతను పవిత్ర గౌడపై అశ్లీల పోస్టులతో ధ్వజమెత్తాడే తప్ప ఇందులో అతను వ్యక్తిగతంగా బావుకున్నదేమీ లేదు. ఒక విధంగా హీరో పట్ల గల దురభిమానమే అతని ప్రాణాలు బలిగొందని చెప్పవచ్చు. మన దేశంలో అంగబలం, అర్థబలం ఉంటే చాలు, తమ దారికి అడ్డుఉండదని భావిస్తూ చెలరేగిపోయే అక్రమార్కులకు అంతూపొంతూ లేదు. సత్వర న్యాయం నానాటికీ మృగ్యమైపోతున్న నేటి రోజుల్లో చట్టాల్లోని లొసుగులను ఆధారం చేసుకుని, కేసులను ఏళ్ల తరబడి నడిపిస్తూ తప్పించుకు తిరిగే బడాచోరులకు తక్కువేం లేదు. దాదాపు పాతికేళ్ల క్రితం ప్రముఖ బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ కృష్ణజింకను వేటాడిన కేసులో ఇప్పటికీ పురోగతి లేకపోవడం ఇందుకు ఉదాహరణ. 1998లో సంఘటన జరిగితే, ఇంకా కోర్టుల్లోనే మగ్గుతోందంటే ఈ కేసు ఏ స్థాయిలో నత్తనడక నడుస్తోందో అర్థం చేసుకోవచ్చు. సినీ నటులకు లక్షల సంఖ్యలో అభిమానులు ఉంటారు. వారిలో చాలా మంది తమ అభిమాన నటుడిని అనుకరిస్తూ, అనుసరిస్తూ ప్రేరణ పొందుతూ ఉంటారు. అలాంటివారికి ఆదర్శప్రాయంగా ఉండేందుకు నటీనటులు తెరపైనే కాదు, తెరవెనుక కూడా మచ్చలేని జీవితాన్ని గడపవలసిన అవసరం ఉంది. కానీ నేటి నటుల్లో చాలా మంది తమ వ్యక్తిగత జీవితం తమ ఇష్టం అనే ధోరణిలో ప్రవరిస్తూ, అభిమానులకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారు. మరో విచిత్రమేమంటే, రేణుకాస్వామిని హత్య చేసే క్రమంలో దర్శన్ తన అభిమాన సంఘాల నాయకుల సహాయాన్ని పొందాడన్న ఆరోపణలు రావడం. అదే నిజమైతే, తా చెడ్డ కోతి వనమెల్లా చెరిచిందన్న సామెత సదరు హీరోగారికి వర్తించకమానదు. ఒక మనిషి ప్రాణాలు తీయడం నాగరిక సమాజంలో చాలా హీనమైన చర్య. పోలీసు స్టేషన్లు, న్యాయస్థానాలు వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలను తోసిరాజని, చట్టాన్ని చేతిలోకి తీసుకుని కిరాతకంగా హత్య చేయడం సహించరాని విషయం. సెలబ్రిటీలు అయినంతమాత్రాన చట్టం నుంచి తప్పించుకోజాలరు. ధనబలం, అంగబలం ఉందనే అహంకారంతో తెగబడితే బుద్ధి చెప్పవలసిన బాధ్యత పోలీసు, న్యాయ వ్యవస్థలపై ఉంది.

# నిరుద్యోగులు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

**జాబ్ మేళాలో పాల్గొననున్న 58 కంపెనీలు**

**రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క)**

ములుగు, జూన్ 17 (తీన్మార్ న్యూస్): గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుద్యోగ యువతీ యువకులు ఈ నేల 19న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ములుగు మండలంలోని ఇంచేర్ల గ్రామములోని ఎంఆర్ గార్డెన్ లో 58 కంపెనీలు విప్రో, ముథ్ డ్ గ్రూప్స్,అపోలో ఫార్మసీ, వరుణ్ మోటార్స్,నెక్సా మోటార్స్, ఆక్సస్ బ్యాంక్ వెట్రో సాఫ్టెక్ సొల్యూషన్ మేడ్ ప్లస్, ఎగ్జెట్ ఐ సొల్యూషన్, సేవన్ టెక్ ఐటి సొల్యూషన్ శ్రీ చైతన్య విద్య సంస్థలు వంటి 58 కంపెనీలు మెగాజాబ్ మేళాలో పాల్గొంటాయి విద్యార్హతలు 7వ తరగతి నుండి డిగ్రీ తో పాటు వృత్తి విద్య కోర్సులు చేసిన వారికి వారి, వారి విద్య అర్హతను బట్టి ఇంటర్వ్యూ నిర్వహించి వెంటనే ఉద్యోగాల్లో చేర్చుకోవడం జరుగుతుంది అని కావున ములుగు నియోజక వర్గం మరియు జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని యువతి యువకులు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క పిలుపునిచ్చారు.



# చదువుకుంటే భవిష్యత్తు మీదే

**– మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్): చదువుకుంటే భవిష్యత్తు మీదే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గంజి లింగయ్య కన్వెన్షన్ సెంటర్ లో సోమవారం మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవతరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతిభా పురస్కారాలను అందించేందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల కు ప్రతిభా పురస్కారాలు అందించడం ఆనందంగా ఉంది అని ఆయన చెప్పారు. విద్య మీద తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. ఇక విద్యకోసం దూరప్రాంతాలకు పోవాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో ఇంజనీరింగ్, లా కళాశాలతో పాటుగా సాంకేతిక శిక్షణ ఇప్పించే కేంద్రాలు కూడా మన ప్రాంతానికి వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన పిల్లలను మంచి స్థితిలో ఉన్న ఉద్యోగులు, విద్యార్థులను దత్తత( మెంటర్) తీసుకుని వారిని ప్రోత్సహించడం ఎంతైనా అవసరం ఉంది అని ఆయన కోరారు. ఆ భగవంతుడు మన మహబూబ్ నగర్ వారికి ఎప్పుడూ చదువుల తల్లి సరస్వతి అండగా ఉంచారని ఆయన చెప్పారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి వెంకటేష్, లక్ష్మణ్ యాదవ్, మైత్రి యాదయ్య, డాక్టర్ శ్రీనివాస్ రాజు, యెన్.శ్రీనివాసులు, మెట్టుకాడి శ్యాం సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణనను వెంటనే చేపట్టాలి

**– ఓటర్ల జాబితా ఆధారంగా చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం**

**– బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం .శ్రీనివాస్ సాగర్**




మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్): బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కుల గణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చిన తర్వాత వాటి కనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు వెళ్తామని కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించి నేడు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు, బిసి రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. సమయం లేదని, కుల గణనను చేయటానికి ఎక్కువ సమయం పడుతుందని తద్వారా ఎన్నికలకు ఆలస్యం జరుగుతుందని ఉద్దేశంతో, కులగణనను కాస్త ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్లను అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆలోచించడం మానుకోవాలని తెలియజేస్తూ లేనిపక్షంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కుల సంఘాలు, ప్రజాసంఘాలతో కలిపి ఉద్యమాలు చేసేందుకు వెనకడుగు వేసేది లేదని ఆయన అన్నారు. కులగణన చేస్తే తమ అధికారాలకు ఎక్కడ దూరం అవుతామని భయపడుతూ, ఎక్కడ ఏ కులం వారు ఎక్కువ వారి సంక్షేమ స్థితిగతులు, వాళ్ళ ఆర్థిక స్థితిగతులు, రాజకీయ స్థితిగతులు అమలు చేయవలసి వస్తుందని ఉద్దేశంతో భయపడి కులగణనను చేయటానికి వివిధ రకాలుగా సాకులు చూపెట్టి వాయిదా వేసి ఎన్నికలకు వెళ్లాలని ప్రయత్నిస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల వ్యతిరేకిగా ముద్ర పడటమే కాకుండా ఈ స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీల పాత్ర ఏంటో చూపెట్టి, తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీ సమాజం మొత్తం ఎదురు చూస్తుందని శ్రీనివాస్ సాగర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు డికె నాయి, బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ నాయకులు జంగం విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలే ఎజెండాగా ముందుకెళ్తాం

**– సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీలో పలువురి చేరిక**

**– ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**



నేరేడుచర్ల, జూన్ 17(తీన్మార్ న్యూస్): దేశంలో, రాష్ట్రంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ప్రజా పోరాటాల ఎజెండాగా ముందుకెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.వేంకటేశ్వర రావు అన్నారు. సోమవారం నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్లో మాస్ లైన్ పార్టీలో చేరికల సందర్భంగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి. వేంకటేశ్వర రావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య లు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచిపోషిస్తు బ్రహ్మనిజాన్ని ఈ సమాజానికి పరిచయం చేస్తూ సమాజంలో పేద వర్గాలకు బతుకు లేకుండా,ఉన్నత వర్గాలు జీవించేలా చేస్తుందని అన్నారు. ప్రజలు సమ సమాజం, కులమతాలు లేని సమాజం కావాలంటే విప్లవ పోరాటాలే శరణ్యమని అన్నారు. ఆ విప్లవ పోరాటాలలో, ప్రజా పోరాటాలలో దేశ, రాష్ట్రవ్యాప్తంగా, మన జిల్లా వ్యాప్తంగా మాస్ లైన్ పార్టీ ముందంజలో ఉన్నదని అన్నారు. మాస్ లైన్ పార్టీ పోరాట స్ఫూర్తిని చూసి నేరేడుచర్ల ఉత్తమ్ పద్మావతినగర్లో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ వాసపల్లయ్య సమక్షంలో 10 కుటుంబాలు మాస్ లైన్ పార్టీలో చేరారు. వీరికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. వేంకటేశ్వర రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి,వీరు మాస్ లైన్ పార్టీ కుటుంబ సభ్యులని వీరికి ఎలాంటి కష్టం వచ్చిన పార్టీ అండగా నిలబడుతుందని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై విస్తృతమైన పోరాటాలను పార్టీ ఆధ్వర్యంలో చేసి ప్రజా సమస్యల పరిష్కారానికై బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించి, ఈ దగాకోరు ప్రభుత్వాలను ఎండగడతామని తెలిపారు. ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా మా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్, పిఓడబ్ల్యు నాయకులు లక్ష్మి, శ్యామల, సత్తమ్మ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం




ఇబ్రహీంపట్నం, జూన్ 17(తీన్మార్ న్యూస్): నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ తెలిపారు. మంగళవారం రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చని, సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆయన చెప్పారు. 9959226141 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని తెలిపారు.

# ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్



పెబ్బేరు, జూన్ 17(తీన్మార్ న్యూస్): బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ త్యాగానికి, కరుణకు, భక్తికి, విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. మహ్మద్ ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం,కరుణ మరియు ఐక్యత అలవర్చుకోవాలని ఆకాంక్షిస్తూ అక్తర్ సప్లయర్ అక్బర్ కి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నారాయణ పేట జిల్లా ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా, మక్తల్ నియోజకవర్గంలో బక్రీద్ పండుగ రోజున ఇంతకు ముందు ఇచ్చిన హామీ మేరకు ముస్లిం సోదరులకు, నూతన ట్రాన్స్ ఫార్మర్, ప్రారంభించిన అనంతరం, బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా అక్కడికి వెళ్లిన శ్రీహరిని, ఈద్గా దగ్గర కరెంట్ ట్రాన్స్ఫార్మర్ ను అక్కడి ముస్లిమ్ సోదరులు ఎమ్మెల్యే ని అడగగా అందుకు స్థానిక ఎమ్మెల్యే స్పందించి మీకు బక్రీద్ పండుగ వరకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేస్తానని చెప్పి నేడు బక్రీద్ పండుగ సందర్భంగా మక్తల్ ఈద్గా దగ్గర నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు పాల్గోన్నారు.

# ఎంపీ చామలను కలిసిన ఔరవాణి గ్రామ కాంగ్రెస్ నాయకులు



నకిరేకల్ ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా రెండు లక్షలకు పైగా మెజార్టీతో గెలుపొందిన పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఔరవాణి గ్రామ కాంగ్రెస్ నాయకులు నడిగోటి శేఖర్, ముప్పిడి రవి, ముక్కముల నాగరాజు, సింగం నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరి సోదరమణులకు బక్రీద్ ముబారక్

## తెలిపిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

వనపర్తి ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్): సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా వనపర్తి పట్టణంలో గోపాల్పేట్ రోడ్డు ఈద్గా దగ్గరికి వెళ్లి బక్రీద్ పండుగ సందర్భంగా వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ అందరు కలిసి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, ముస్లిం సోదరులకు పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మరియు వనపర్తి పట్టణంలో ముస్లిం సోదరులు ఈ బక్రీద్ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం, లక్ష్మీ రవి యాదవ్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, భువనేశ్వరి శ్యామ్, వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సుక్కరాజు, దేవన్న నాయుడు, సింగోటం నాయుడు,



శ్రీరంగాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, తాడిపర్తి శంకరయ్య, శివ గౌడ్, ఆవుల రాజేష్, ఉంద కోటి కృష్ణ, వాకిటి నారాయణ, శేఖర్ రెడ్డి, నక్క రాములు, కార్తీక్, నరేష్ సాగర్, శశాంక్ సాగర్, ఉదయ్ కుమార్, కొమ్ముటిల్లు, ఈరపోగు శ్రీనివాసులు, కందికోట శ్రీను, పి వెంకటేష్ ,గజ్జల విజయ్, మలంక రాజు, శ్రీశైలం, శివ, కురటి నరేష్ ,రాములు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నంది అవార్డు పొందిన సత్యంను సన్మానించిన మెపా కమిటీ

హనుమకొండ, జూన్ 17 (తీన్మార్ న్యూస్): ఇటీవల హనుమకొండలో జరిగిన తెలంగాణ సాహితీ సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డు జాతీయ నంది పురస్కారం పొందిన ముదిరాజ్ ముద్దు బిడ్డ నిరంతరం జాతి అభివృద్ధి ఐక్యత కోసం కృషి చేస్తున్న తోడేటి సత్యం ముదిరాజ్ కు జాతీయ నంది ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని అందుకు గాను మెపా ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది అని మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉన్నత స్థానానికి ఎదిగిన జాతి బిడ్డలను గౌరవించుకోవడం మన ధర్మం అని సత్యం ముదిరాజ్ సేవలను కొనియాడారు. అనంతరం నంది అవార్డు గ్రహీత తోడేటి సత్యం ముదిరాజ్ మాట్లాడుతూ ఉన్న ఊరికి, కన్న తల్లికి, జాతి అభివృద్ధికి చేసిన సేవ ఎంతో విలువనిచ్చిందని అని, అలాగే మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ రాష్ట్ర కమిటీ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు జాతి భవితకు భరోసా ఇచ్చే



విధంగా ఉన్నాయని అన్నారు. నన్ను ఈ సందర్భంగా సన్మానం చేసిన మెపా రాష్ట్ర కమిటీ సభ్యులకు పులి దేవేందర్ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నీరటి రాజు ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, పాండవుల రాణా ప్రతాప్ ముదిరాజ్,ఈశ్వరయ్య ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# ఆర్ ఎంపి, పిఎంపి బతుకు భరోసా

## పాదయాత్రని జయప్రదం చేయాలి

**- ఆర్ ఎం పి,పి ఎమ్ పి యాచారం మండల అధ్యక్షులు డాక్టర్ మంద మహేందర్**



యాచారం, జూన్ 17(తీన్మార్ న్యూస్): ఆర్ ఎం పి,పి ఎం పి,గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని 19 వ తారికు తలపెట్టిన పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని ఆర్ ఎం పి, పి ఎమ్ పి యాచారం మండల అధ్యక్షులు డాక్టర్ మంద మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మంద మహేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్ ఎం పి, పి ఎం పి,గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు, తనిఖీలను వెంటనె ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యులకు పారామెడిక్ కోర్స్ పెట్టి దాదాపు వెయ్యి గంటలు ట్రైనింగ్ ఇచ్చిన అప్పటి ప్రభుత్వం తీరా సర్టిఫికెట్ ఇచ్చే సమయానికి పెద్దాయన లోకం విడిచి వెళ్లి పోయారు. ఆయన కాలం చేసిన తరువాత వచ్చిన ప్రభుత్వాలు గ్రామీణ వైద్యుల సమస్యలను పట్టించుకోలేదు ఆ సర్టిఫికెట్ గురించి ఊసే లేదు మళ్ళీ గ్రామీణ వైద్యులకు గుర్తింపు పత్రాలు ఇచ్చి ప్రభుత్వ అనుమతులుతో నియమ నిబంధనలతో ప్రజలకు సేవలు చేసుకొనే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ వైద్యుల మీద చేసిన తనిఖీలు, దాడులకు నిరసనగా 19 వ తారికు ఎల్ బి నగర్ శ్రీకాంతాచారి విగ్రహం దగ్గర నుంచి కోటిలోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కార్యాలయం వరకు పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్రంలోని గ్రామీణ వైద్య సోదరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పరకాల పట్టణంలో ఘనంగా బక్రీద్ పండుగ

**సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ**

పరకాల, జూన్ 17 (తీన్మార్ న్యూస్): సోమవారం పరకాల పట్టణంలో బక్రీద్ పండుగ సందర్భంగా ఈదుగ స్థలంలో ఘనంగా ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలను చేయగా పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొని వారు మాట్లాడుతూ ఆ అల్లా దీవెనలు ఎల్లప్పుడూ మీపై ఉండాలని బక్రీద్ పండుగ త్యాగం, భక్తి విశ్వాసానికి ప్రతిక మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సహోదర భావాన్ని అందరూ అనుసరించాలని మీరందరూ పరకాల ప్రజలపై దేవుని దీవెనలు ఉండాలని మీరు కూడా ప్రార్థన చేయాలని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను. పరకాల మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల



లావణ్య రమేష్. బండి రాణి సదానందం గౌడ్, ఏకు రాజు. సమన్వయ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు రంజాన్ ఆలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని. సాబీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీ కొట్టి ప్రాణాలు కోల్పోయిన

## బీరసాగర్ కీ చెందిన వ్యక్తి

**మృతి చెందిన కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి**

**బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి**

మహాదేవపూర్, జూన్ 17 (తీన్మార్ న్యూస్): మహాదేవపూర్ మండలం బీరసాగర్ గ్రామానికి చెందిన జైన మధునయ్య ఆదివారం రాత్రి ఉట్లపల్లికి వెళ్లి వస్తున్న క్రమంలో అడ్డగోలుగా, జీరో లారీలతో రవాణా చేస్తున్న క్రమంలో లారీ ఢీ కొట్టి అక్కడికక్కడే మరణించారు. పూసుకుపల్లి క్వారీ నుండి తరలిస్తున్న ఇసుక లారీ దీని బాధ్యత పూర్తిగా మన ప్రాంత శాసనసభ్యులు, మంత్రి అయినటువంటి దుద్దిల్ల శ్రీధర్ బాబు బాధ్యత వహించాలని అన్నారు. ఎన్నికల ముందు అక్రమంగా సాండ్ మాఫియా జరుగుతుందని, మా ప్రభుత్వం వచ్చాక ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిషేధిస్తామని ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకీ వచ్చిన శ్రీధర్ బాబు మీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అక్రమ రావణాలకు అడ్డాగా మారిందని, మంథని, కాళేశ్వరం, మహాదేవపూర్, కాటారం ప్రాంతాల జనాలను మభ్యపెట్టి, ఆశచూపి అధికారంలోకి వచ్చాక కనీసం వాళ్ళను పట్టించుకున్న నాదుడే లేడన్నారు. సొంత నియోజకవర్గం నీ మిత్రులు, బంధువుల కన్ను నన్నలలో అధికారులను బెదిరిస్తూ, అక్రమ వ్యవహారం నడిపిస్తున్నారన్నారు. ఈ రోజు ఆక్సిడెంట్ లో మరణించిన జైన మధునయ్య కుటుంబానికి టిఎస్ఎండిసీ తరుపున, మీ కాంగ్రెస్



ప్రభుత్వం తరుపున మృతుని కుటుంబానికి 20 లక్షల ఎక్సగ్రేషియా ఇవ్వాలని బీజేపీ పార్టీ తరుపున మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. రోజు 500 వందల లారీలలో కనీసం 200 లారీలకు పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారు. ఇక్కడ పీఓ గా విధులు నిర్వహిస్తున్న తారక్ మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మృతుని కుటుంబానికి బీజేపీ పక్షాన తోడుగా ఉంటాం, కొట్లాడుతామన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ చాగర్ల రవీందర్, కక్కు శ్రీనివాస్, ఐలయ్య యాదవ్, మనోజ్,జనగాం పోశం,రాకేష్, జోగేష్, సుమన్ బీజేపీ నాయకులు ఉన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించిన మంత్రి సీతక్క



మర్రిపెడ, జూన్ 17 (తీన్మార్ న్యూస్): సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎం.పి బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ఎంపీ బలరాం నాయక్, డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి పర్యటించిన పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఈ సందర్భంగా విద్యార్థులకు



పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మత్తు మాఫియాను ఉక్కు పాదంతో అణిచివేస్తాం

**బాలిక కుటుంబానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది**

**బాలిక మృతికి కారకులను కఠినంగా శిక్షిస్తాం**

**బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించిన సీతక్క, ఎంపీ బలరాం బలరాం, ఎంఎల్ఏలు**

మహబూబాబాద్, జూన్ 17 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మ తండా కు చెందిన బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బాలిక కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామి ఇచ్చారు. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో గంజా, మత్తు మాఫియాలను ఉక్కు పాదంతో అణిచి వేస్తున్నామని అన్నారు.



రాష్ట్రంలో ఆగాయి త్యాలు జరగకుండా వాటి మూలలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంశీప్రియాను ఆశీర్వదించిన యువనేత ధనసరి సూర్య

మంగపేట, జూన్ 17 (తీన్మార్ న్యూస్): మంగపేట మండల రమణక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల నాగ సాంబయ్య కుమార్తె వంశీప్రియా ఫల పుష్పలంకరణ వేడుక కు హాజరై చిన్నారిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య ఆశీర్వధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దబత్తుల జగదీశ్, మండల సీనియర్ నాయకులు పయ్యావుల బాబురావు, చిట్యాల బాలకృష్ణ, పత్రీ రాజు, ఇప్ప సమ్మయ్య, కోవెల రామ్మోహన్, నాగమూర్తి,



రాజశేఖర్, ప్రశాంత్, చంటీ, తదితరులు పాల్గొన్నారు.

# క్రమం తప్పని వైద్య సేవలు చారిత్రాత్మకం

**- వైరా పట్టణ ప్రముఖులు చింతనిప్పు వెంకటయ్య**

**- విద్యా, వైద్య రంగాల్లో సమూల మార్పులు అవసరం**

**- బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు**

వైరాటౌన్: బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో 108 నెలల నుంచి క్రమం తప్పని వైద్య సేవలు అందించడం చారిత్రాత్మకమైన కృషి అని వైరా ప్రముఖులు చింతనిప్పు వెంకటయ్య అన్నారు. ప్రతి నెల మూడవ ఆదివారం వైరాలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బోడేపూడి కళానిలయం వైద్య శిబిరం గత 108 నెలల నుంచి క్రమం తప్పకుండా నిరంతరంగా నిర్వహించడం జరుగుతుంది.

ఆదివారం ఖమ్మం ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలమర్రి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైరా ప్రముఖులు చింతనిప్పు (నాగార్జున) వెంకటయ్య, బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురి అవుతున్నారని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. డాక్టర్ల బృందం క్రమం తప్పకుండా వైద్య శిబిరానికి హాజరు కావడం వల్ల బోడేపూడి వైద్య శిబిరంలో రెండు రాష్ట్రాల నుంచి ప్రజలు సేవలు పొందటం జరుగుతుందన్నారు. విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులు రావాలని అన్నారు. వైద్యం భరించలేని ఖరీదు కావడంతో ప్రజలు సకాలంలో వైద్యం పోందలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని రమేష్, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొంతు సమత, గుడిమెట్ల రజిత, మాదినేని రజినీ, గుడిమెట్ల మోహన్‌రావు, అనుమోలు రామారావు, పాసంగులపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ, అయిలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి వర్షానికే విత్తనాలు వేశారు..

**- వర్షం లేక పెడబొబ్బలు..**

**- పెట్టుబడి నష్టం.. రైతుల పాలీట శాపం..**

జుక్కల్: మ్నెన్న వర్షం పడిందని విత్తుకున్నారు , ప్రస్తుతం వర్షాలు పడటం లేదని విత్తిన మెలకెత్తడం కష్టంగా ఉందని మండలంలోని పలు గ్రామాల రైతులు లబోదిబో మని మెత్తుకుంటున్నారు. మండలంలో మ్నెత్తం ముప్పై తొమ్మిది వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉంది. జుక్కల్ మండలంలో అన్నిరకాలైన పంటలు పండించే భూములు ఉండటంతో కూరగాయలు, పండ్ల తోటలు, ఖరీఫ్ లో సాయా, పెసర, మినుము, పత్తి, కందులు, తో పాటు ఖరీఫ్ పంటలు అనవాయితిగా పండిస్తు వస్తున్నారు మండల రైతులు. ఇటివలే జుక్కల్ మండలంలో మూడూ రోజుల క్రితం వర్షం పడటంతో రైతులు అదరబాదరగా తందర పాటు పడి ఖరీదైన ఎరువులు, విత్తనాలు కోనుగోలు చేసి విత్తేశారు. ప్రస్తుతం విత్తిన నాటి నుండి నేటి వరకు వర్షాలు పజక పోవడంతో పెట్టుబడి నష్టం వాటిల్లే ప్రమాదం చోటు చేసుకుందని రైతులు బాద పడుతున్నారు. ఎప్పడికి రైతులకు ప్రకృతి వింతగా ప్రవర్తిస్తు ఇవసరం ఉన్నప్పుడు వర్షాలు పడవు కానీ అనవసరం ఉన్నప్పుడు వర్షాలు పడటంప్రతిఏటా సహజంగా మారింది.

# నిద్రలో విద్యా శాఖ అధికారులు

వరంగల్, విద్యా శాఖలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చినా, అధికారులు మాత్రం పాత ప్రభుత్వమనే భ్రమల్లోనే ఉన్నారు. మొద్దు నిద్ర వీడడంలేదు. దాని ఫలితమే తెలంగాణలో పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలేం జరిగింది?తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. తెలుగు పాఠ్య పుస్తకం ముందుమాటలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, విద్యాశాఖ మంత్రిగా సబిత ఇంద్రారెడ్డి పేర్లు యధాతథంగా ఉంచేశారు. ఈ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. దీనికి బాధ్యులు ఎవరన్నదానిపై విచారణ మొదలైంది.పాఠ్య పుస్తకాలను కనీసం చూడకుండా పంపిణీ చేయడంపై విద్యాశాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ లో కొత్త ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు దాటింది. అయినా అధికారులు ముందుమాట మార్చకపోవడాన్ని చాలా మంది తప్పుబట్టారు. పుస్తకాలు చూసుకుని విద్యార్థులు సంతోషంగా ఉన్న సమయంలోనే ప్రభుత్వం షాకింగ్ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలన్నీ వాపస్ తీసుకోవాలని విద్యాశాఖను ఆదేశించింది. దీంతో ఉపాధ్యాయులు పంపిణీ చేసి పుస్తకాలన్నీ తిరిగి తీసుకునే పనిలో ఉన్నారు.విద్యాశాఖ పుస్తకాలు వాసస్ తీసుకోవడానికి ప్రధాన కారణం.. పుస్తకాల్లో ముందు మాట మార్చకపోవడమే అని తెలుస్తోంది. గత బీఆర్ఎస్ సర్కార్.. ముందు మాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి పేర్లతో ముద్రించి పంపిణీ చేసింది. ఈసారి పుస్తకాలు ముద్రించిన తెలుగు అకాడమీ.. ముందు మాట మార్చలేదు. దీంతో అన్ని పుస్తకాల్లో పాత ముందుమాటనే ముద్రించింది. ఇందులో పొరపాట్లు ఉన్నాయి. పొరపాటును గుర్తించిన ఉపాధ్యాయులు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.మరోవైపు పుస్తకాలపై మాజీ సీఎం కేసీఆర్ ఫొటోతోపాటు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, సంజాలకులు జగదీశ్వర్ పేర్లు కూడా ఉన్నాయి. దీంతో అలర్ట్ అయిన విద్యాశాఖ అన్ని పాఠ్య పుస్తకాలను వాపస్ తీసుకోవాలని ఆదేశించింది.పాఠ్య పుస్తకాలు వాపస్ తీసుకున్న విద్యా శాఖ, కొత్తవి ఎప్పుడు పంపిణీ చేస్తారు.. పుస్తకాల్లో ముందు మాట మార్చడానికి ఎంత సమయం పడుతుంది.. అప్పటి వరకు పాఠాలు ఎలా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎలాంటి నిర్ణయం తీసుకుంటామనే విషయంలో ప్రభుత్వం నుంచిగానీ, విద్యా శాఖ నుంచిగానీ ఎలాంటి ప్రకటన రాలేదు. దీంతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం నుంచి పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలను ఉపాధ్యాయులు వెనక్కి తీసుకున్నారు. విద్యాశాఖ తీసుకున్న నిర్ణయంపై ఇంటా బయటా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఖమ్మం అధికారి హన్మకొండలో రాసలీలలు...

### విచారించి వదిలేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు..?

హన్మకొండ : ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఓ పోలీసు ఇన్స్పెక్టర్ పాడు పనికి ఒడిగట్టాడు. యువతితో రాసలీలలు సాగిస్తూ పోలీసులకు చిక్కాడు. ఈ ఘటన హనుమకొండ నగరంలోని చింతగట్టు సమీపాన ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం చోటు చేసుకుంది. సోషల్ మీడియాలో వైరల్ మారిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. వరంగల్ జిల్లాకు చెందిన సదరు అధికారి ఖమ్మం జిల్లాలో ఎస్ఐబీ విభాగంలో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. 2009లో కానిస్టేబుల్గా విధుల్లో చేరిన ఆయన 2014లో ఎస్సైగా, ఆతర్వాత ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్నాడు. ఆ ఇన్స్పెక్టర్కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. అయితే, సదరు ఇన్స్పెక్టర్ తన ప్రియురాలితో పాటు మరికొందరు స్నేహితులతో కలిసి చింతగట్టు సమీపాన ఫంక్షన్ హాల్లో విందు ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. ఓ గదిలో స్నేహితులు మద్యం సేవిస్తుండగా, ఇంకో గదిలో యువతితో ఆ సీఐ రాసలీలల్లో మునిగి తేలినట్లు తెలిసింది. ఈ విషయం టాస్క్ ఫోర్స్ పోలీసులకు తెలియడంతో వారు వెళ్లి యువతితో ఉన్న పోలీస్ ఇన్స్పెక్టర్ ను చూసి షాక్కు గురైనట్లు సమాచారం. అయితే, టాస్క్ ఫోర్స్ పోలీసులను గమనించిన ఇన్స్పెక్టర్ స్నేహితులతోపాటు యువతి పారిపోయినట్లు తెలిసింది.దీంతో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించి వదిలిపెట్టినట్లు సమాచారం. అయితే, సదరు ఇన్స్పెక్టర్ స్నేహితులను, యువతిని పోలీసులే తప్పించారా లేక పరారయ్యారా అన్నది చర్చ జరుగుతోంది.ఈ విషయమై పోలీసులను సంప్రదించడానికి ప్రయత్నించగా ఎవరూ అందుబాటులోకిరాలేదు.

# బిఈడి చేసిన వారికి అవకాశం ఇవ్వాలి

### ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి

జగిత్యాల, తెలంగాణ రాష్ట్రంలో పిఎస్ హెచ్ఎం పదోన్నతులలో బిఈడి చేసిన వారిని కూడా పరిగణనలోకి తీసుకుని పదోన్నతులు కల్పించాలని జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు కరీంనగర్ పట్టభద్రుల శాసన మండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డికి ఉపాధ్యాయ సంఘాల నేతలు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి స్పందించి ముఖ్యమంత్రి , విద్యశాఖ ఉన్నతాధికారులకు సమస్య పరిష్కారం కొరకు పోన్ ద్వారా వివరించారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, పీఎస్ హెచ్ఎం పోస్టుల ప్రమోషన్ కోసం బీఈడీతో ఎస్జీటీగా నియామకమైన వారు పూర్తిగా అర్హులని ప్రకటించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇటీవల విడుదల చేసిన బదిలీలు, ప్రమోషన్ షెడ్యూల్ ఎల్ ఆర్ సి నెంబర్ 565లో జూన్ 3న ఈ విషయాన్ని స్పష్టంగా తెలియ జేశారని జీవన్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువ చ్చారు. కనీసం ఇంటర్మీడియట్, డీఈడీ ఉన్నా సరే, వారిని కూడా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టులకు పరిగణిస్తూ సీనియారిటీ లిస్ట్ తయారు చేయమని స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చారని అంతేకానీ బీఈడీ ఉన్నవారికి ప్రమోషన్లు ఇవ్వకూడదని ఎక్కడా చెప్పలేదన్నారు. స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ పోస్టుకు కచ్చితంగా డిగ్రీ, బీఈడీ ఉండాలి కాబట్టి డిగ్రీ , బీఈడీ ఉన్నవారు కచ్చితంగా పీఎస్ హెచ్ఎం ప్రమోషన్ పోస్టుకు పూర్తిగా అర్హులని గతంలో 2009 నుండి 2015 వరకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించి ఈ సారి కేవలం డిఈడి అర్హతలు కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతోనే పిఎస్ హెచ్ఎం పదోన్నతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది సీనియర్ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, దీన్ని ఉపసంహరించుకొని, పాత విధానాన్ని అనుసరించి డిఈడి , బిఈడి అర్హతలు కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయల్గాసిందిగా కోరారు. పిఎస్ హెచ్ఎం పోస్టులకు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు తిరిగి ప్రాథమిక పాఠశాలల్లోనే విధులు నిర్వహించే సందర్భంలో జూనియర్ ప్రధానోపాధ్యాయులు గా సీనియర్ సహాయకులు పని చేయడం ద్వారా మానసిక వేదన కు గురి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.అందరికి సమ న్యాయం జరిగే విధంగా 65 వేల ప్రాథమిక ఉపాధ్యాయుల విశాల ప్రయోజనాల దృష్ట్యా, సాంకేతిక పొరపాటును సరిచేస్తూ ఆదేశాలు చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు యాళ్ల అమర్ నాథ్ రెడ్డి ,తూంగురి సురేష్,మచ్చ శంకర్,బోగ రమేష్, గంగాధరి మహేష్,గొల్లపల్లి మహేష్ గౌడ్,బోనగిరి దేవయ్య,యెన్నం రాం రెడ్డి,దూమల శంకర్ బాబు, బోయినపల్లి ఆనందరావు, గుర్రం శ్రీనివాస్ గౌడ్,బైరం హరికిరణ్, బోయినపల్లి ప్రసాద్ రావు,రాంచంద్రం, నరేందర్, ఓద్నల రాజశేఖర్, అయిల్నేని నరేందర్ రావు,నరుకుల నర్సయ్య,మ్యాన పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు షురూ....

హైదరాబాద్, తెలంగాణలో మరో పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇన్నాళ్లూ ఎన్నికల కోడ్ కారణంగా ముందు కదలని ప్రక్రియను ఇప్పుడు వేగవంతం చేసి ప్రజల కళ్లల్లో సంతోషాన్ని నింపాలని భావిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో పేదలకు ఇల్లు ఒకటి. ఇప్పటికే ప్రజాపాలన పేరుతో అర్హుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. ఇప్పుడు వాటి దుమ్ముదులిపే పనిలో పడ్డారు అధికారులు ఇందిరమ్మ ఇళ్లు కావాలని అభ్యర్థిస్తూ 83 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని ఇప్పటి వరకు స్క్రూటీనీ చేయలేదు. ఇప్పుడు వాటిని వడపోసి అసలైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేస్తారు. ఓవైపు ఈ ప్రక్రియ సాగుతుండగానే మరో వైపు అసలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎలా ఉండాలనే అంశంపై అధ్యయనం ప్రారంబిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డబుల్ బెడ్రూమ్ పేరుతో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పుడు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. తాత్కాలిక బడ్జెట్‌లో కూడా దీనికి నిధులు కేటాయించింది. ఈ పథకం కోసం 7740 కోట్లు కేటాయించారు. అంతే కాకుండా ఈ పథకాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. ఈ పథకానికి హడ్కో వెయ్యికోట్ల రుణాన్ని కూడా మంజూరు చేసింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ముందుక సాగలేదు. ఇప్పుడు వాటిని జెట్‌స్పీడ్‌తో పూర్తి చేయాలని భావిస్తున్నరు. వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నమూనాలు పరిశీలించనున్నారు. ఆయా రాష్ట్రాల్లో లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణం, వాటి కోసం చెల్లిస్తున్న నిధులు అన్నింటిపై అధ్యయనం చేసి ఓ సరికొత్త మోడల్‌ను తయారు చేయనున్నారు. దాని ప్రకారం పథకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోంది. దీని కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఏడాదికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన. దానికి తగ్గట్టుగానే నిధులు కేటాయిస్తోంది. ఐదేళ్లలో ఇరవై లక్షలకుపైగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది ప్లాన్. ఒక్కో నియోజకవర్గానికి ఒక ఏడాదిలో 3500 ఇళ్లు నిర్మించను న్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తే వివాదాలు లేకుండా ప్రక్రియ పూర్తి చేయవచ్చనే ?లోచన ప్రభుత్వం ఉంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటీనీ చేసి లబ్ధిదారులను ఎంపిక, ఇటు ఇళ్లపై అధ్యయనం అన్నీ మూడు నెలల్లో పూర్తి చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిశ్చయించింది ప్రభుత్వం.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

రంగారెడ్డి: కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అల్మాస్ గూడ రాజీవ్ గృహకల్ప కు చెందిన శివ(52) భార్య లక్ష్మితో తరచూ గొడవ పడుతూ ఇంటి నుండి వెళ్లిపోతున్నాడు ఎప్పటి లాగానే రెండు రోజుల క్రితం భార్యతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయాడు. అల్మాస్ గూడ లోని కోమటికుంట చెరువులో మృతదేహం కనిపించింది. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.
అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భర్త మేస్త్రి పని,భార్య చంపాపేట్ డీమార్ట్ లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు

# పింఛన్ పెంపు ఏమయే....?

### 100 రోజుల్లోనే ఇస్తామని 6నెలలైనా ఊసెత్తని కాంగ్రెస్..?

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు

హైదరాబాద్: రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తాం. అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదు. 44 లక్షల మందికిపైగా లబ్ధిదారులు దివ్యాంగులు దాదాపు 5 లక్షల మంది, రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తాం. అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదు. వందరోజుల్లోనే హామీని అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా ఊసెత్తడం లేదు. ఎప్పుడెప్పుడు పెరిగిన పింఛను అందుకుందామా.? అని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తుంటే పాతపద్ధతిలోనే పైసలు వేసి చెయ్యిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా 2 వేల పింఛన్‌ను 4వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ప్రకటించింది.4 వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను 6వేలకు పెంచుతామని చెప్పింది.ఈ హామీలను 100 రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి ఇప్పటికి 180 రోజులైంది. రాష్ట్రంలో అన్నిరకాల పింఛన్ల లబ్ధిదారులు మొత్తం 44లక్షల మంది ఉన్నారు. వీరంతా పెరిగిన పింఛన్ ఎప్పుడు అందుతుందా.? అని ఎదురుచూస్తున్నారు. వీరిలో దాదాపుగా ఐదు లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. మిగతావారిలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత, గౌడ, హెచ్ఐవీ, బోధకాలు బాధితులు, డయాలసిస్ రోగులు ఉన్నారు. నిరాటంకంగా ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వంసమాజంలో నిస్సహాయులుగా ఉన్న వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొదట పింఛన్‌ను వెయ్యికి పెంచి అందించింది. రెండో టర్మ్‌లో 2,000 కు పెంచింది. 2014 నవంబర్‌లో ఆసరా పెన్షన్ పథకాన్ని ప్రారంభించి కరోనా లాంటి కష్టకాలంలోనూ నిరాటంకంగా అందించింది. ప్రారంభంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, హెచ్ఐవీ బాధితులు,చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులకు పింఛన్లు అందజేసింది. 2015 మార్చి బీడీ కార్మికులకు, 2017 ఏప్రిల్ నుంచి ఒంటరి మహిళలకు, 2018 ఏప్రిల్‌ని ఫైలేరియా బాధితులకు, 2022 ఆగస్టు నుంచి డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను వర్తింపజేసింది. త్వరలోనే పింఛన్ల చెల్లింపునకు సిద్ధమవున్న కాంగ్రెస్ ప్రభుత్వం,పాత విధానంలోనే వెళ్లేందుకు యోచిస్తున్నట్టు సమాచారం. 44లక్షల మంది లబ్ధిదారులకు పింఛను ఇవ్వాలంటే నెలకు సగటున వెయ్యి కోట్ల చొప్పున ఖర్చవుతుందని, ఇప్పుడా మొత్తాన్ని రెట్టింపు చేయడం వల్ల మరో వెయ్యి కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు.కొత్తగా అసరా పింఛను కోసం ప్రజాపాలనలో చేసిన దరఖాస్తు లన్నీ అటకెక్కినట్టు తెలుస్తున్నది. ఉన్న పింఛన్లను పెంచి ఇవ్వడంపైనే దృష్టిపెట్టని ప్రభుత్వం, తీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వద్దేపల్లి హనుమంతు ఇస్తుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# రుణమాఫీపై కొత్త గైడ్ లైన్స్...

హైదరాబాద్, రుణమాఫీ స్కీమ్ పై తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15వ తేదీలోపు రూ. 2 లక్షల లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని గత కొద్దిరోజుల కిందట సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెప్పిన సంగతి తెలిసిందే. ఎన్నికలు ముగియటంతో రుణమాఫీపై రేవంత్ సర్కార్?గట్టిగా ఫోకస్ చేసే పనిలో పడింది. రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన నేపథ్యంలో? ఏ విధంగా అమలు చేస్తారనే దానిపై రైతుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా కటాఫ్ తేదీ ఎలా ఉంటుందనే దానిపై చర్చ జరుగుతోంది. దీనికితోడు ఏకకాలంలో రైతుల రుణమాఫీ ఎలా సాధ్యమవుతుందనేది కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ప్రతిపక్ష పార్టీల నుంచే అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. అయితే రేవంత్ సర్కార్ మాత్రం?. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని చెబుతున్నారు.రూ. 2 లక్షల రుణమాఫీ కోసం రూపొందించే విధివిధానాలపై సర్కార్ ఇప్పటికే ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం. అయితే ఈ వారంలోనే మంత్రివర్గం సమావేశం అవుతుందని తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా రుణమాఫీపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారని ప్రభుత్వ వర్గాల మేరకు తెలుస్తోంది.ప్రస్తుతం ఉన్న రుణాలు ఎన్ని?? కటాఫ్ తేదీని నిర్ణయించటం, అధిక సంఖ్యలో రైతులకు లబ్ధి చేకూర్చే మార్గాలపై కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. దాదాపు ఈ సమావేశం తర్వాత?. కీలక ప్రకటన వెలువడే ఛాన్స్ ఉంది. అయితే రుణమాఫీ గైడ్ లైన్స్ విషయంలో ప్రభుత్వం సరికొత్త ఫార్ములాను కూడా పరిశీలిస్తోందని సమాచారం..!రుణమాఫీ స్కీమ్ లో లబ్ధిదారులుగా ఎవరిని గుర్తించాలి..? ఎలాంటి రుణాలకు ఈ స్కీమ్ ను వర్తించాలనే దానిపై కూడా సర్కార్ పలు ఆలోచనలు చేస్తోంది. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్ మార్గదర్శకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్కీమ్ లో కింద అర్హులైన రైతులందరికీ ప్రతి ఏడాది రూ.6 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తోంది. అయితే ఈ స్కీమ్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పన్నులు చెల్లించే వారికి వర్తించదు. కేవలం రైతులకు మాత్రం వర్తిస్తుంది. ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో పలు పదవుల్లో ఉండే వారిని కూడా ఈ స్కీమ్ ను మినహాయించారు. వీటితో పాటు మరికొన్ని మార్గదర్శకాలు కూడా ఈ స్కీమ్ కు సంబంధించి ఉన్నాయి.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో కిసాన్ సమ్మాన్ నిధి(పీఎం కిసాన్ ) మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుంటే ఎలా ఉంటుంది..? ఫలితంగా అసలు రైతులకు మేలు జరుగుతుందా..? ఈ స్కీమ్ ను విజయవంతంగా అమలు చేయటంలో ఈ గైడ్ లైన్స్ ఎంతవరకు పని చేస్తాయనే దానిపై కూడా తెలంగాణ ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇవే కాకుండా?. రుణమాఫీ డబ్బులను ఏ విధంగా చెల్లించాలనే దానిపై కూడా సర్కార్ పలు ఫార్ములాలను పరిశీలించినట్లు సమాచారం. ప్రభుత్వం ముందు అనేక మార్గాలు ఉండగా.. వీటిన్నింటిపై కేబినెట్ లో సమగ్రంగా చర్చించి? ఓ నిర్మయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. రేపోమాపో కేబినెట్ భేటీకి సంబంధించి ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే?. ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# కల్వ కుంట్ల ఫ్యామిలీ సేఫ్....

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం రేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బయటపడిన ఈ కేసులో ఇప్పటికే పలువురు అదికారులు అరెస్ట్ అయి జైల్లో ఉన్నారు. ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న ప్రభాకర్‌రావు మాత్రం విదేశాల్లో ఉంటున్నారు. మరోవైపు ఈ కేసుపై పోలీసులు ఇటీవలే చార్జిషీట్ కూడా దాఖలు చేశారు. అయినా.. నిందితులుగా జైల్లో ఉన్న అధికారులకు బెయిల్ కూడా రావడం లేదు.ఇదిలా ఉంటే.. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతా గత పాలకుల కనసన్నల్లోనే జరిగింది అన్నది వాస్తవం. విచారణలో రాధాకిషనరావు, తిరుపతన్న, భుజంగరావు విచారణలో ఇదే విషయం తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే తాము ఫోన్ ట్యాపింగ్ చేశామని చెప్పారు. ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశామన్న వివరాలను కూడా వెల్లడించారు. అయినా పోలీసులు అధికారులకు బెయిల్ రాకుండా చేస్తున్నారు తప్ప మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను టచ్ కూడా చేయడం లేదు.ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులైన భుజంగరావు, తిరుపతన్నలు మరోమారు బెయిల్ కోసం నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. చార్జిషీట్ దాఖలు చేసినందున సహజంగానే వీరికి బెయిల్ రావాలి. కానీ పోలీసులు మాత్రం వీరికి బెయిల్ ఇవ్వొద్దని కోర్టును కోరారు. బయటకు వస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని, విచారణ ఇంకా కొనసాగుతుందని తెలిపారు. మరోవైపు భుజంగరావు, తిరుపతన్న తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. రాజకీయ దురుద్దేశంతోనే వీరిని అరెస్ట్ చేశారని తెలిపారు. వీరిపై ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడించారు. చార్జిషీట్ దాఖలు చేసినా.. విచారణ కొనసాగుతోందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. దీంతో బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. మరో వైపు దిలావుండగా ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా పెద్ద ఎత్తున మనీ సీజ్ చేసింది రాధాకిషన్‌రావు టీమ్. సీజ్ చేసిన సొమ్ము ఎంత? అందులో నొక్కేసినదెంత? అనేదానిపై దర్యాప్తు అధికారులు ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. ఎన్నికల్లో డబ్బు పంపిణీపై తాము ఫోకస్ చేశామని నిందితులు విచారణలో అంగీకరించారు. దీంతో ఆ కోణంలో లోతుగా దర్యాప్తు చేయనున్నారు.ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రతిపక్షాలకు చెందిన వాహనాలపై కన్నేసింది ఆ టీమ్. డబ్బు రవాణా విషయం తెలియగానే అప్పటి హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావుకు సమాచారం ఇచ్చేవారు. దీని ఆధారంగా సోదాలు నిర్వహించేవారు. ఈ తతంగమంతా చాలా పకడ్బందీగా సాగేది. అయితే కొన్ని సందర్భాల్లో దొరికిన డబ్బులో కొంత కాజేసి, మిగతాది లెక్కల్లో చూపించారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.చట్ట విరుద్ధంగా మనీ రవాణా చేయడం నేరం. అందులోనూ అప్పటి డీసీపీ టీమ్ ఎంత చెబితే అంతే పట్టు బడినట్టు సంతకాలు చేసేశారట అధికారులు. ఇప్పుడు దీనిపైనే అధికారులు దృష్టి సారించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో డబ్బు రవాణా చేస్తూ పట్టుబడినవారిని పిలిచి విచారించాలని భావిస్తోంది సిట్. మొత్తానికి రాధా లీలలు ఇంకెన్ని బయటపడతాయో చూడాలి.ఇక రేవంత్ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్ జోకిలి పోకపోవడానికి మరో కారణం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వారిని అరెస్టు చేస్తే.. కక్షసాదింపు చేశారని గులాబీ నేతలు సిపతీ కోసం ప్రచారం చేసుకుంటారని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నేతల జోలికి వెళ్లడం లేదని అంటున్నారు.

# రాజస్థాన్ వ్యాపారి మోసం

జైపూర్, అమెరికాకు చెందిన చెరిష్ అనే మహిళ జైపూర్‌లోని జోహ్రీ బజార్‌లో బంగారు దుకాణం యజమాని నుంచి బంగారు పాలిష్‌తో కూడిన అభరణాలను కొనుగోలు చేసింది. అయితే వాటికి అక్షరాలా 6 కోట్ల రూపాయలు వెచ్చించింది. విదేశీ మహిళను ఆ నగల వ్యాపారి నిట్ట నిలువునా మోసం చేశాడు, నాణ్యమైన బంగారు నగల పేరుతో ఒకటి కాదు రెండు కాదు ఆరు కోట్ల రూపాయల దోపిడికి పాల్పడ్డాడు. అమెరికాలో ఆ మహిళ ఓ ఎగ్జిబిషన్‌లో ఆ ఆభరణాలను ప్రదర్శించింది. ఈ క్రమంలో అవి నకిలీవని తేలింది. వాటి విలువ కేవలం 300 మాత్రమేనని తెలిసి షాక్‌కు గురైంది. వెంటనే సదరు మహిళ జైపూర్‌కి వచ్చి షాప్ యజమాని గౌరవ్ సోనీని నిలదీసింది.దుకాణం యాజమాని ఆమె ఆరోపణలను కొట్టిపారేసాడు. దీంతో చెరిష్.. జైపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.అలాగే యూఎస్ ఎంబసీ అధికారులనుంచి కూడా సహాయం కోరింది. స్పందించిన అధికారులు ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా జైపూర్ పోలీసులను కోరారు. 2022లో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా గౌరవ్ సోనీతో పరిచయం ఏర్పడిందని.. గత రెండేళ్లుగా ఆభరణాల కోసం ? 6 కోట్లు చెల్లించినట్లు ఆ మహిళ పోలీసులకు తెలిపింది. ప్రస్తుతం గౌరవ్, అతని తండ్రి రాజేంద్ర సోనీ పరారీలో ఉండగా.. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఆకస్మికంగా పలు విత్తన దుకాణాల్లో తనిఖీ చేసిన నంద్యాల మండలం వ్యవసాయ అధికారులు..

నంద్యాల: అంతర్గత తనిఖీ అధికారుల బృందం సహాయ వ్యవసాయ సంచాలకులు,ఆత్మకూరు వారు శ్రీ ఆంజనేయ ,వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు తో కలిసి ఆకస్మికంగా పలు విత్తన దుకాణాలలో తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా పలు విత్తన దుకాణాల యందు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్స్,మరియు పలు పత్రాలు తనిఖీ చేయడం జరిగింది.తనిఖీలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు రిజిస్టర్ నిర్వహణలో పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూరు వారు శ్రీ ఆంజనేయ మాట్లాడుతూ విత్తన దుకాణాల యజమానులు

1. అనుమతి ఉన్న విత్తనాలు మాత్రమే విక్రయించాలని,
2.సరైన ధృవ పత్రాలు కలిగి ఉండాలని, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని,
3.ఓఖీఖ కంటే ఎక్కువ ధరకు విక్రయించారాదని,
4.అదేవిధంగా విత్తనం కొన్న ప్రతీ రైతుకు రశీదు ఇవ్వాలని చెప్పడం జరిగింది.
5.స్టాక్ బోర్డు ప్రతీరోజూ అప్డేట్ చెయ్యాలని

అదేవిధంగా స్టాక్ బుక్ మరియు గ్రౌండ్ బ్యాలెన్స్ సరిగా ఉండేట్లు చూసుకోవాలని హెచ్చరించడం జరిగింది.విత్తన చట్టం 1966 కి అనుగుణంగా అన్ని పాటించి వ్యాపారం చేస్కోవాలని అలా లేనిచో విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగినది.

# పలు కాలనీల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

మేడ్చల్: అల్వాల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు , మచ్చ బొల్లారం, అల్వాల్, వెంకటాపురం డివిజన్ ల కాలనీ , బస్తీల లలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అల్వాల్ సర్కిల్ మున్సిపల్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాలు అందజేసి అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ డివిజన్లోని పలు కాలనీ బస్తీలలో ప్రజా సమస్యను తన దృష్టికి తీసుకురాగా సంబంధిత మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్, జోనల్ కమిషనర్ ,డిప్యూటీ కమిషనర్, ఉన్నతాధికారులకు తెలియ జేశానని. సమస్యలను పరిష్కరించాలని మరల మరల (రిమైండర్) లేఖలు రాస్తున్నానని సమస్యలు పరిష్కరించాలని ..బీటీ,సీ సీ రోడ్ ప్యాచ్ వర్క్ లు పలు కాలనీలలో బాక్స్ డ్రైనేజీ, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం,చెరువుల సుందరీ కరణ, పార్కుల అభివృద్ధి, చెరువులలో గుర్రపు డెక్క తొలగించాలని , వంటి పలు అభివృద్ధి పనుల గురించి కులంకషంగా చర్చించి నూతన అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేసి, టెండర్ అయి మధ్యలో ఆగిపోయిన పనులను పునరుద్ధరించుటకై, టెండరై ప్రారంభించబోయే పనుల కోసం, జరుగుతున్న పనులను, గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మున్సిపల్ సర్కిల్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ మల్లయ్య (మల్లారెడ్డి) ఈ.ఈ శ్రీ కాంతి, టౌన్ ప్లానింగ్ ఏసిపి సాంబయ్య, డి.ఈ. కార్తీక్, రంజిత్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు అరుణ్, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, జీ హెచ్ ఎం సి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ అల్వాల్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

జగిత్యాల::వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా,ప్రకృతి వైపరీత్యాల సంభవానికి ముందే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని జగిత్యాల అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ పై వివిధ జిల్లా, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ వరదలు, భారీ వర్షాల వలన ప్రమాదాలు, ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరగాలన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వలన ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ప్రణాళికలో సిద్ధం చేసుకోవాలని అన్నారు..గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ దిశగా అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వర్షాకాలంలో పారిశుధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం, రోగాలు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించా లని, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగు నీటి క్లోరినేషన్ నిర్వహించాలని తెలిపారు. చేరువులు, కుంటలు పొంగి పొరలే అవకాశం ఉన్నందున ప్రజల రవాణకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు పి.మధుసూదన్, ఎన్. ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాస్, జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

# వరద నష్టం జరుగకుండా చర్యలు.

జయశంకర్ భూపాలపల్లి, మోరంచవాగు పరిసరాలలో సాగవుతున్న పంటలు వరద ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జెన్కో సిఈ, సింగరేణి అధికారులతో కలిసి

ఘణపురం మండల పరిధిలోని దుబ్బపల్లి శివారు మోరంచవాగు పరిసరాలు ముంపుకు గురయ్యే పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం జులై నెలలో వచ్చిన భారీ వర్షాలు కారణంగా మోరంచపల్లి గ్రామం మునిగిపోయి, భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా జెన్కో అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ ఏటా ముంపుకు కారణమవుతున్న సమీపంలోని జామాయిల్ తోటను పూర్తిగా తొలగించాలని తెలిపారు. మోరంచవాగులో వెంటనే పూడిక తీత పనులు చేపట్టాలని ఆదేశించారు. మోరంచవాగును శుభ్రపరచాలని అలాగే నీళ్లు వేగంగా వెళ్లేందుకు వాగును వెడల్పు చేయాలని సూచించారు. జెన్కో యాష్ పాండ్ దగ్గర నిర్మించిన కాలువను వెడల్పు చేయాలని, దానికి సంబందించిన పనులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని వారం రోజులలోగా పనులు ప్రారంభించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ స్కూల్స్ లో జనగణమన కంపల్సరీ

శ్రీనగర్, దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పాఠశాలల్లో ఉదయం స్టూడెంట్స్ జాతీయ గీతాన్ని ఆలపిస్తారు.. ఇప్పటి వరకూ ఈ నియమం జమ్మూ కశ్మీర్ స్కూల్స్ కు వర్తించేది కాదు.. అయితే జాతీయ గీతం ఆలాపన విషయంలో జమ్మూ కశ్మీర్ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతంలోని అన్ని పాఠశాలల్లో జాతీయ గీతాన్ని ఆలపించడాన్ని జమ్మూ కశ్మీర్ ప్రభుత్వంతప్పనిసరి చేసింది. జమ్మూ కాశ్మీర్లోని పాఠశాల విద్యా శాఖ అన్ని పాఠశాలలను జాతీయ గీతంతో ఉదయం అసెంబ్లీని ప్రారంభించాలని ఆదేశించింది. కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ లోని అన్ని స్కూల్స్ లో ఉదయం అసెంబ్లీ ఏకరీతిగా జరపాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సర్క్యులర్ జారీ చేసింది. దీంతో ఇక నుంచి జమ్ము కశ్మీర్ స్కూల్ లో జనగణమణ గీతం వినిపించనుంది.ఇలా అసెంబ్లీ జాతీయ గీతంతో పాఠశాల మొదలు పెట్టడం.. ఉదయం నిర్వహించే నైతిక సమగ్రత విలువలను పెంపొందించడంతో పాటు అసెంబ్లీ విద్యార్థుల మధ్య ఐక్యత, క్రమశిక్షణను పెంపొందిస్తుందని జమ్మూ కశ్మీర్ ప్రిన్సిపల్ సెక్రటరీ అలోక్ కుమార్ తెలిపారు. ఈ సమయంలో పాఠశాలలకు అతిథి వక్తలను ఆహ్వానించాలని, పర్యావరణంపై అవగాహన కల్పించాలని, ఉదయం జరిగే సమావేశాల్లో డ్రగ్స్పై అవగాహన పెంచుకోవాలని స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పేర్కొంది. మానసిక, శారీరక శ్రేయస్సుపై మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల (ఎన్డిపిఎస్) హానికరమైన ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని సర్క్యులర్ లో పేర్కొంది. మార్గదర్శకాల ప్రకారం ఉదయం అసెంబ్లీ వ్యవధి 20 నిమిషాలుగా నిర్ణయించబడింది. విద్యార్థులకు సమాజంలోని పరిస్థితులు, భిన్నమైన సంస్కృతులు, చారిత్రక విషయాలు, పర్యావరణంపై అవగాహన వంటి 16 అంశాలను పాఠశాలల్లో తప్పనిసరిగా పాటించాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు.

# రైతులుకి తీపి కబురు బ్యాంకు ఖాతాలోకి పీఎం కిసాన్ డబ్బు

ఢిల్లీ, దేశవ్యాప్తంగా రైతులకు కేంద్రంలో కొత్తగా కొలువుదీరిన మోదీ సర్కార్ 3 పెద్ద శుభవార్త చెప్పింది. ఈ సారి ముందుగా ప్రధాని తన ప్రస్థానాన్ని రైతులకు మేలు చేసే కార్యక్రమం నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 17వ విడత సొమ్ము జమ కోసం నిరీక్షణకు తెరపడనుంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన వెంటనే, రైతుల కోసం తదుపరి విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని మంజూరు చేసే ఫైలుపై సంతకం చేశారు. దీంతో కోట్ల మంది రైతుల ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. తాజాగా వారి ఖాతాల్లో డబ్బు జమకు సంబంధించిన తేదీ వివరాలు వెలువడ్డాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం జూన్ 18. 2024 న మొత్తం దాత ఖాతాలో జమ చేయబడుతుందని సమాచారం. ప్రధాని మోదీ జూన్ 18న వారణాసిలో పర్యటిస్తుండగా. అక్కడి నుంచి డిబిటి, ద్వారా దేశంలోని 9.3 కోట్ల మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు 20,000 కోట్లు బదిలీని పరిశీలిస్తారని తెలుస్తోంది. వాస్తవానికి పీఎం కిసాన్ యోజన అనేది పేద రైతుల సంక్షేమం కోసం మోదీ సర్కార్ తీసుకొచ్చిన స్కీమ్. రైతు బంధు పేరుతో తెలంగాణలో గత ప్రభుత్వం అమలు చేసిన పథకాన్ని దేశవ్యాప్తంగా రైతులకోసం మోదీ విస్తరించారు.

# జీహెచ్ఎంసి పరిధిని పెంచవద్దు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిని పెంచే ప్రతిపాదనను బీజేపీ పార్టీ వ్యతిరేకిస్తుందని, తద్వారా రంగారెడ్డి జిల్లా ఉనికి దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, బొక్క నర్సింహ్మారెడ్డి. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మల్లారెడ్డిలు అన్నారు. ఈ మేరకు హిమాయత్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 21 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్స్ జీహెచ్ఎంసీ విలీనం చేయాలనీ చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదన ను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిని పెంచాలనే ప్రభుత్వ ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ప్రాబల్యం కొనసాగడానికి జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలను, కార్పొరేషన్లు విలీనం చేయడానికి అధికారులు పూనుకుంటున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరిస్తే హైదరాబాద్ చుట్టు ఉన్న గిరి, మేడ్చల్ జిల్లాలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. చెరువులు, కుంటలు కబ్జాలకు గురైయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసేముందు తాము వ్యతిరేకించామని వారు అన్నారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేసేందుకు, మజ్లిస్ను సంతృప్తి పరిచేందుకు ఈ నిర్ణయం తీసుకుందని వారు ఆరోపించారు. ఈ నిర్ణయం రాజకీయ కోణం మాత్రమే అన్నారు. ఈ అశాస్త్రీయమైన నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గతంలో జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసి హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసి హైదరాబాద్ను అభివృద్ధి చేశామని చెప్పారాని విమర్శించారు. జిహెచ్ఎంసీల విలీనం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీని విస్తరించే మానుకోవాలని లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలని కలుపుకుని అడ్డుకుంటామని, దీంతో పాటు లీగల్గా ఎదుర్కొంటామని వారు హెచ్చరించారు.

# బారాస నేతలపై పోలీసులకు ఫిర్యాదు

హుజురాబాద్: సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బి.ఆర్.ఎస్. నాయకుల పై హుజురాబాద్ ఏసిపి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు గత 10 రోజులుగా కొందరు బా రాస పార్టీ నాయకులు మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్ పైన మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ గారి గురించి సోషల్ మీడియా వేదిక గా అసత్యపు ప్రచారాలు చేస్తు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు వ్రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, వేకల తిరుపతి,కొలిపాక శంకర్ నేరేళ్ళ మహేందర్ గౌడ్, సందమల్ల బాబు, చల్లూరి రాహుల్, మహిళా నాయకురాల్లు వేముల పుష్పలత, లంకదాసరి లావణ్య, ఆలేటి సుశీల, పుల్ల రాధ, యండి కరీమా, లక్ష్మీ, దుబాసి బాబు, కుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, సమ్మెట సంపత్, తాళ్ళపెల్లి రమేష్, బండారి సదానందం, మోరె తిరుపతి, గంటా కిరణ్ రెడ్డి, గడ్డం రాఘవేంద్ర, కడారి తిరుమల,తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే కఠిన చర్యలు

**జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్**

జగిత్యాల,:::ఫిట్నెస్ లేని స్కూల్, కాలేజీ బస్సులు రోడ్డెక్కితే కఠిన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి వంశీధర్ హెచ్చరించారు. ఫిట్నెస్ లేని ప్రయివేట్ స్కూల్, కాలేజీ బస్సులను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా బస్సు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ , ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్లను అధికారులు తనిఖీ చేశారు. ఫిట్నెస్ లేని స్కూల్, కాలేజ్ బస్సులు తనిఖీ చేసి ఫిట్నెస్ లేని మూడు స్కూల్ బస్సులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వంశీధర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 470 స్కూల్ , కాలేజ్ బస్సులకు గాను 320 బస్సులు మాత్రమే ఫిట్నెస్ కలిగి ఉన్నాయని మిగతా150 బస్సులు ఫిట్నెస్ చేయించుకోవాలని యజమానులకు సూచించారు. ఇందులో ఏమైనా బస్సులు స్క్రాప్ కు వెళ్లాయాఇంకా ఎన్ని బస్సులు ఉన్నాయో సమాచారం ఇవ్వాలని యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చామని డిటివో తెలిపారు. ఫిట్నెస్ లేని స్కూల్, కాలేజ్ బస్ లు నడిపి పిల్లల జీవితాలతో ఆటలాడుకోవద్దని చెబుతూ వెంటనే ఫిట్నెస్ చేయించుకోవాలని జిల్లా రవాణా శాఖాధికారి వంశీధర్ అన్నారు.

# రాత పరీక్షా లేకుండానే ఉద్యోగాలు ఇవ్వాలి

**సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన**

**కలెక్టరేట్ ఎదుట సిఐటియూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల నిరసన**

జగిత్యాల, :ఆశా వర్కర్లకు ఎలాంటి రాత పరీక్షా లేకుండానే ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు నష్టం కలిగించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సులోచన డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ నిరసనకు సీఐటీయూ నాయకులు పూర్తి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.

ఆశాలకు టార్గెట్ ఇస్తూ పని ఒత్తిడి తీసుకువస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించే విధంగా జాబ్ చార్ట్ ఉత్తర్వులను ఇవ్వాలని కోరారు. జీతాలు చెల్లించడంలో ఆలస్యం చేయకుండా ప్రతినెల రెండవ తారీఖునే అందజేయాలని సులోచన కోరారు. వీటితోపాటు ఆశ వర్కర్ల ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సులోచన కోరారు.ఈ నిరసన కార్యక్రమంలోఆశ యూనియన్ అధ్యక్షురాలు ఆత్మకూరి లత, కార్యదర్శి మమత, జిల్లా కమిటీ సభ్యురాళ్లు జీవలక్ష్మి, జ్యోతి, వసంత, సంధ్య, దివ్య, సరిత, రాణి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్యా బోధన..

**అమ్మ ఆదర్శ పాఠశాల పనులతో కొత్త రూపు**

**విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి..**

**మంచి మార్కులు సాధించాలి..**

**అభివృద్ధి పనులను 100% పూర్తి చేయండి..**

**నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వండి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని తెలిపారు. కరీంనగర్ లోని హౌసింగ్ బోర్డు కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సదుపాయం, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్ సరఫరాకు సంబంధించిన పనులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులతోనూ మాట్లాడారు. విద్యా బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యవంతంగా చేపట్టాలని, అదేవిధంగా 100% పూర్తి చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపడితే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. పనులు పూర్తయిన చోట వెంటనే ఎంబీ రికార్డులు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పెండింగ్లో పెట్టవద్దని పేర్కొన్నారు. జూలైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బూట్లు అందించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. దీంతో మంచి ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు.. ఉపాధ్యాయుల వివరాలు.. అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ హెచ్ఎంను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఎంఈఓ మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి పథకం..ఆరంభం

హైదరాబాద్, రాష్ట్రంలోని అక్కాచెల్లెమ్మలకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా శక్తి పథకం కింద మరో సర్వీస్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో 'మహిళా శక్తి ? క్యాంటీన్ సర్వీస్' ల ఏర్పాటుకు సీఎస్ శాంతి కుమారి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి ? క్యాంటీన్ సర్వీస్ ' లను ఏర్పాటు చేస్తున్నట్టు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్లు, పారిశ్రామిక ప్రాంతాలలో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్?లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు సీఎస్. ఇప్పటికే, అన్న క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీ కా రసోయ్ అనే పేరుతో బెంగాల్?లో నడుస్తున్న క్యాంటీన్?ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు.రానున్న రెండేళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్?ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు చెప్పారు. క్యాంటీన్?ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్ ను సి.ఎస్ ఆదేశించారు

# కువైట్ మృతుల కథలు...

హైదరాబాద్, కువైట్ లోని మంగఫ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో మొత్తం 50 మంది మృతి చెందగా, వీరిలో 45 మంది భారతీయులు, ముగ్గురు ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నట్లు కువైట్ అధికారులు ప్రకటించారు. మృతి చెందిన భారతీయుల్లో ముగ్గురు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వాళ్లంతా కొద్దిరోజుల కిందటే అక్కడికి వెళ్లి ప్రాణాలు కోల్పోవడం బాధను కలిగించే విషయం. ఈ ప్రమాదంలో మృతి చెందిన ఒక్కొక్కరిది ఒక్కో గాథ.

శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం జింకిభద్రకు చెందిన తామడ లోకనాథం(31) ఆరేళ్లుగా ఎన్బిటిసి సంస్థలో రోలింగ్ ఆపరేటర్ హెల్పర్‌గా పని చేస్తున్నారు. ఇటీవల స్వగ్రామానికి వచ్చి వెళ్లారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత తన క్యాంపునకు చేరుకొని ప్రయాణ బడలికతో నిద్రపోయాడు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో నిద్రలోనే మృత్యుఒడిలోకి జారుకున్నారు. నిబంధనల ప్రకారం ఆయన క్యాంపునకు తిరిగి రాగానే ఆ వివరాలను ఎంట్రీ చేయించుకోవాలి. అలా చేయకపోవడం వల్ల క్యాంపు లిస్టులో అతని పేరును చేర్చలేదు. దీంతో మరణ ధ్రువీకరణలో ఆలస్యం జరిగింది. లోకనాథం ఇటీవలే ఊర్లోని గ్రామదేవత సంబరాలు కోసం కువైట్ నుంచి వచ్చారు. ఎన్నికల ఫలితాలను చూసి అందరితో సరదాగా గడిపి మంగళవారం కువైట్ బయలుదేరారు. అర్ధరాత్రి దాటిన తర్వాత క్యాంపును చేరుకుని నిద్రలోనే తిరిగిరాని లోకాలు చేరుకున్నారు. లోకనాథం మృతితో జింకిభద్రలో విషాదఛాయలు అలుముకున్నాయి. తమను ఆదుకుంటాడనుకున్న కొడుకు లేడని తెలుసుకుని లోకనాథం తల్లిదండ్రులు తల్లడిల్లుతున్నారు. మృతదేహాన్ని వెనక్కి రప్పించేలా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

ఇదే క్యాంపులో మరో ఐదుగురు తెలుగువాళ్ళు ఆశ్రయం పొందారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్న వరప్పాడుకు చెందిన మీసాల ఈశ్వర్ (45), పెరవలి మండలం కండవల్లికి చెందిన ముల్లేటి సత్యనారాయణ (45) చనిపోయినట్లు కువైట్ లోని భారత రాయబార కార్యాలయం గురువారం రాత్రి అధికారికంగా ప్రకటించింది. వీరిద్దరూ హైవే స్టోర్ లో డెలివరీ బాయ్స్ గా పని చేస్తున్నారు. మీసాల ఈశ్వర్ పదేళ్లుగా కువైట్ లోని హైవే సూపర్ మార్కెట్లో సేల్స్ బాగా పని చేస్తున్నారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఇటీవలే కుమార్తెకు వివాహం నిశ్చయమైనా విమానం టికెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో కువైట్ నుంచి రావడానికి మరో నాలుగు రోజులకు వాయిదా వేసుకున్నారు. నాలుగు రోజుల్లో వస్తాడనుకున్న ఈశ్వర్ విగతజీవిగా వస్తుండడంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు వుతున్నారు. ఇదే ప్రమాదంలో మృతి చెందిన బుల్లెట్ సత్యనారాయణ తన కుటుంబాన్ని పోషించుకునేందుకు పదేళ్లుగా కువైట్లో పని చేస్తున్నారు. ఈయనకు భార్య, చదువుకునే కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారు. బుధవారం నాటి అగ్ని ప్రమాదంలో సత్యనారాయణ తీవ్ర గాయాల పాలయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత ఎంతో మంది తమ ప్రాణాలను దక్కించుకునేందుకు పరుగులు పెట్టారు. ఈ క్రమంలోనే చనిపోయారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం కొమ్మగూడెం గ్రామానికి చెందిన కే గంగయ్యతోపాటు తెలంగాణకు చెందిన మరో ఇద్దరు కూడా ప్రమాదం జరిగిన భవనంలోనే ఉన్నారు. తెల్లవారుజామున ప్రమాదం జరగగానే వీరు తప్పించుకునే ప్రయత్నం చేశారు. మెట్లపై మాడిపోయిన స్థితిలో మృతదేహాలు కనిపించడం, దట్టమైన పొగ అలుముకోవడంతో భవనంపై నుంచి దూకేశారు. కేబుల్ వైర్ల సాయంతో రెండో అంతస్తు నుంచి దూకినట్లు గంగయ్య తెలియజేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన 50 మంది మృతదేహాలు గుర్తించలేని విధంగా తయారు కావడంతో అధికారులు వీరిని గుర్తించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కువైట్ లో పనిచేసే తండ్రి ప్రదీప్ తన కుమారుడు మృతదేహాన్ని గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చివరకు తన కొడుకు ఒంటిపై ఉండే టాటూ ద్వారా గుర్తించగలిగారు. శరీరమంతా మసిబారిపోయి ముఖం ఉబ్బి ఉందని, టాటూ లేకుంటే గుర్తించడం కష్టమయ్యేదని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. మిగిలిన మృతదేహాలు గుర్తింపునకు డిఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఆ తర్వాతే స్వదేశాలకు మృతదేహాలు తరలింపు ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. మృతి చెందిన భారతీయుల్లో కేరళకు చెందినవారు 23 మంది, తమిళనాడుకు చెందిన ఎనిమిది మంది ఉన్నారు. మిగిలిన వారిలో ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నుంచి ముగ్గురేసి, ఒడిశా నుంచి ఇద్దరు, హర్యానా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, కర్ణాటక, బిహార్ రాష్ట్రాలకు చెందిన ఒక్కో బాధితుడు ఉన్నారని భారత విదేశాంగ శాఖ గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలియజేసింది. కువైట్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన భారతీయుల మృతదేహాలను వెనక్కి తీసుకొచ్చేందుకు ప్రభుత్వ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే వాయుసేన విమానం కువైట్ చేరుకుంది. కువైట్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు కేంద్రం రెండు లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించగా, కేరళ సీఎం ఫినరై విజయన్ ఐదు లక్షలు చప్పున పరిహారాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఇస్తామని మలయాళీ వ్యాపారవేత్త యూసఫ్ అలీ, రెండు లక్షలు చొప్పున ఇస్తామని మరో వ్యాపారవేత్త రవి పిళ్ళై వెల్లడించారు.

# డీఎస్సీలో అర్హత మార్కులు తగ్గింపు

హైదరాబాద్, తెలంగాణలో ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు డిగ్రీలో కనీస మార్కుల శాతాన్ని తగ్గించింది. డీఎస్సీకి పోటీపడే జనరల్ కేటగిరీ అభ్యర్థులకు ఇకపై డిగ్రీలో 45 శాతం, ఇతరులకు 40 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. ఈ మేరకు గతేడాది సెప్టెంబరులో జారీచేసిన (జీవో నం.25)ఉత్తర్వులను సవరిస్తూ.. తాజాగా విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మరోసారి ఉత్తర్వులు(జీవో నం.14) జారీచేశారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అన్ని సబ్జెక్టుల్లోనూ, స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్), లాంగ్వేజ్ పండిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టుల్లో మార్కుల శాతాన్ని తగ్గించినట్టు వెల్లడించింది. ఇప్పటిదాకా స్కూల్ అసిస్టెంట్ , భాషా పండిట్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల పోస్టులకు జనరల్ కేటగిరి అభ్యర్థులకు డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి ఇతర కేటగిరి అభ్యర్థులకు డిగ్రీలో కనీసం 45 శాతం మార్కుల నిబంధన ఉండేది. అయితే జనరల్ అభ్యర్థులకు 45 శాతంగా, ఇతరులకు 40 శాతానికి కుదిస్తున్నట్లు తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనల ప్రకారం మార్పులు చేశారు. డీఎస్సీకి దరఖాస్తు చేసేవారి సందేహాలు తీర్చేందుకు అధికారులు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేశారు. సాంకేతిక సహాయం కోసం విద్యార్థులు 91541 14982, 63099 98812 నంబర్లతోపాటు, ష్ణవశ్రీజూటవబఎ బిబటబఇ2024ఏణఎజీతిశ్రీ.ఇనీఎ ఈ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు. డీఎస్సీ-2024 కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 'టెట్' మార్కుల వివరాల సమర్పణ కోసం 'ఎడిట్' ఆప్షన్‌ను విద్యాశాఖ అందుబాటులో తీసుకొచ్చింది. అభ్యర్థులు తమ టెట్ స్కోర్‌తో పాటు ఇతర వివరాలను కూడా తప్పులుంటే సరిదిద్దుకోవచ్చు. అదేవిధంగా టెట్-2024లో అర్హత సాధించిన అభ్యర్థులు ఒకసారి డీఎస్సీ పరీక్షకు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు డీఎస్సీకి దరఖాస్తు చేసుకోలేకపోయిన, కొత్తగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.

జూన్ 20 వరకు దరఖాస్తుకు అవకాశం..

తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 29న 'మెగా డీఎస్సీ-2024' నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్ ద్వారా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) - 6,508 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్ - 2,629 పోస్టులు, లాంగ్వేజ్ పండిట్ - 727 పోస్టులు, పీఈటీ (వ్యాయామ ఉపాధ్యాయులు) - 182 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్(స్కూల్ అసిస్టెంట్) - 220 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్(ఎస్జీటీ) - 796 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4న ప్రారంభంకాగా.. దరఖాస్తుకు జూన్ 20 వరకు అవకాశం కల్పించారు. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ కోసం 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు దరఖాస్తుల సంఖ్య దాదాపు 2.2 లక్షల వరకు ఉంది. జూన్ 12న టెట్ ఫలితాలు వెలువడటంతో.. డీఎస్సీ కోసం దరఖాస్తు చేసుకునేవారి సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది.

జులై 17 నుంచి పరీక్షలు.. టెట్-2024 ప్రక్రియ పూర్తికావడంతో.. తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీ-2024 నిర్వహణపై అధికారులు దృష్టి సారించారు. ప్రస్తుతం డీఎస్సీ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. జూన్ 20తో దరఖాస్తు గడువు ముగియనుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. జులై 17 నుంచి 31 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం

## జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

జగిత్యాల: :ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దామని, జిల్లాలో ఈ నెల 20న జరుగనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పిల్లలందరికీ నులిపురుగు నివారణ కొరకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమానికి పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ సమావేశ మందిరం జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అధ్యక్షతన వివిధ అనుబంధ శాఖల, జిల్లా స్థాయి ఉన్నత అధికారులకు సమావేశం నిర్వహించారు..ఇంచార్జీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సమియుద్దీన్ సమన్వయ కర్తగా కార్యక్రమ వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని దిగ్విజయం పూర్తి చేయాలని సూచించారు.

01-19 సంవత్సర వయస్సు గల అందరు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలని, ఈ కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం చేయాలని, పాఠశాలల్లో, కళాశాలల్లో, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు ఎలికపాములు సంక్రమణ వల్ల కలిగే దుస్ప్రభావాల గురించి ప్రార్ధన సమావేశాల్లో, తరగతి గదిలో విద్యార్థులకు వివరించి, అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 20 న ఆల్బండజోల్ జోన్ మాత్రలు వేసుకునే విధంగా చూడాలని, ఎవరైనా తప్పిపోయిన పిల్లలను 27 తేదిన నిర్వహించే "మ్యాప్- అప్" రోజున మాత్రలు వేయించాలని తెలిపారు. అలాగే జిల్లా విద్యాధికారి,ఇంటర్మీడియట్ విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటి రెసిడెన్సియల్ పాఠశాలల సంక్షేమ అధికారులు, అందరు విద్యార్థులకు మాత్రలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాపరిషత్ సి.ఈ.వో.,డి.పి.వో, డీఆర్డీవో లు, మండల అభివృద్ధి అధికారులు, పంచాయితి సెక్రేటరీలు, అంగన్ వాడి కార్యకర్తలకు, మెప్మా సిబ్బంది కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ స్థానిక సిబ్బందికి సహకరించాలన్నారు.. అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటిలలో టాం-టాం, టి.వి. వార్త పత్రికల్లో నులి పురుగు నివారణ కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం కల్పించేలా చూడాలని కోరారు. అలాగే ఐ.ఎం.ఏ ఇతర స్వచ్ఛంద సంస్థలు జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. జిల్లాలోని 1 నుండి 19 సంవత్సర వయస్సు గల 2,52,158 పిల్లలు ఉన్నట్లు అంచనా, వేయడం జరిగిందని, వీరందరికి అంగన్ వాడి కేంద్రాలలో మరియు పాఠశాలల్లో ఆల్బండజోల్ మాత్రలు వేయబడునని, పాఠశాలలోని విద్యార్థులకు ( 6-19సం.) వయస్సు గలవారికి ఉపాధ్యాయులు ఈ మాత్రలు పోయినట్లు,. అంగన్ వాడిలో నమోదు అయిన పిల్లలకు,ఏ పాఠశాలలో నమోదు కాని పిల్లలకు అంగన్ వాడి కేంద్రాల్లో ఈ మాత్రలు వేయబడునని తెలిపారు. జబ్బు చేసిన, ఏదైనా చికిత్స పొందుచున్న పిల్లలకు కోలుకున్న తరువాత మాత్రమే ఈ మాత్రలు వేయాలని, ఎవరైనా ఈ రోజున మాత్రలు తీసుకోనివారికి ఇదేనెల (జూన్ ) 27న నిర్వహించే"మాప్ అప్" రోజున మాత్రలు వేయబడునని, ఈ అల్బెండజోల్ మాత్రలు నమలడం లేదా చప్పరించి మింగవలెనని,1-2 సం. పిల్లలకు అర మాత్ర,

2-5 సం. వయస్సు వారికి 1 మాత్ర పౌడర్ రూపంలో నీటిలో కరిగించి తాగిపించ వలేనని,6-19 సం. మధ్య వయస్సు వారికి ఒక మాత్ర నమిలి మింగవలెనని తెలిపారు. నమిలి మింగడం వల్లే మందు ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలిపారు. మాత్ర వేసుకొనుటకు పరిశుభ్రమైన నీటినే వాడాలని,కాచి చల్లార్చిన నీటినే వాడాలని,కలుషిత నీరువల్ల ఇతర దుస్ప్రభావాలు కలిగే అవకాశం ఉందని, జాగ్రతాలు వహించాలని కోరారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని గూర్చి బ్లాక్బోర్డ్ పై వ్రాయడం, ప్రార్థన సమావేశంలో వివరించాలని తెలిపారు. మాత్రల పంపిణి రోజు అందరు విద్యార్థులు హాజరయ్యే విధంగా, అందరికి మాత్రలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ సూపరిండెంట్,

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ,టి.వి.వి. జిల్లా కోఆర్డినేటర్ లు కార్యక్రమంలో ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే ఎదుర్కొనుటకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఒకరితో ఒకరు సహకరించుకుంటూ సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రానున్న వర్షాకాలంలో నైపథ్యంలో దృష్ట వ్యాధులు నివారణ నియంత్రణ చర్యలు, సంసిద్ధత గురించి జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ లో చర్చించడం, వివిధ శాఖల మధ్య సమన్వయ పరచడం గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.వో. ఎం. రఘువరన్, ఆర్డీవో ఎం. సంపత్ రావు, జిల్లా పంచాయితీ అధికారి ఓ. దేవరాజ్,జిల్లా విద్యాధికారి ప్రతినిధి,ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ,ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటి సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రుల మెడికల్ సూపరిండెంట్ లు,మున్సిపాల్ కమిషనర్,

డిప్యూటి డి.ఎం.హెచ్.వో, ప్రోగ్రాం అధికారులు, డిపిఆర్వో తదితరులు పాల్గొన్నారు.

# సీనిఫక్కీలో 3 లక్షలు చోరీ

మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలో దొంగల ముఠా రెచ్చిపోయింది. ప్రధాన రహదారి పక్కనే పట్టపగలు కారు అద్దాలు పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు. పక్కా స్కెచ్ వేసి చోరీ చేసి చిక్కకుండా చెక్కేశారు. సీసీ టీవీ ఫుటేజీ అసలు గుట్టు బయటపెట్టింది. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సెంటర్ చౌక్‌లో పట్టపగలు నిలిపి ఉన్న కారులో మూడు లక్షల రూపాయల చోరీ ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. కోస్గికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి నారాయణపేటలోని ఒఖుజూ అనే ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో ఇంటి లోన్ తీసుకున్నాడు.

లోన్ చెల్లింపులో భాగంగా రూ.3లక్షల నగదును ఊఆఈఅ బ్యాంక్ లో ఆఆ తీసి చెల్లించాలని భావించాడు. అయితే సదరు బ్యాంక్ లో ఆఆ తీయడం వీలు కాలేదు. దీంతో మళ్ళీ సెంటర్ చౌక్ లోని ఒఖుజూ బ్యాంక్ లో మేనేజర్ తో మాట్లాడేందుకు వెళ్ళాడు. కారులోనే నగదు ఉంచి మేనేజర్‌తో చర్చించేందుకు మొదటి అంతస్తుకు వెళ్ళాడు. అనంతరం వచ్చి చూసేసరికి కారు డ్రైవర్ సీట్ అద్దం పగిలి ఉంది. అందులోని నగదు మాయమైంది. అవాక్కైన వెంకటేష్ స్థానికులను ఆరా తీశాడు. గుర్తు తెలియని వ్యక్తులు కారు చుట్టూ తిరిగిరాని చెప్పారు. దీంతో విషయం పోలీసులకు చెప్పాడు. వెంకటేష్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు స్థానికులను ఆరా తీశారు. సమీపంలోని ఓ గోల్డ్ షాప్ లో సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలించడంతో చోరీని ధృవీకరించారు పోలీసులు. ఇక మొత్తం ఎపిసోడ్ లో నిందితులు పక్కా స్కెచ్ ప్రకారమే చోరికి పాల్పడ్డారు. ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఈ చోరి ఘటనలో భాగస్వాములు అయ్యారు. ఆఆ తీసేందుకు వెళ్ళిన ఊఆఈఅ బ్యాంక్ నుంచే వెంకటేష్ ను ఈ ముగ్గురు దుండగులు ఫాలో చేశారు. అదును కోసం వెంకటేష్ ఎక్కడికి వెళితే అక్కడికి వెళ్ళారు. చివరకు ఒఖుజూ బ్యాంక్ వద్ద కారు నిలపడంతో కాసేపు రెక్కి నిర్వహించారు. ఎవరికి అనుమానం రాకుండా ముగ్గురులోని ఒక వ్యక్తి డ్రైవర్ డోర్ అద్దం పగులగొట్టి అక్కడి నుంచి జారుకున్నాడు.

# దాయదుల ఘర్షణలో వ్యక్తి మృతి

నారాయణపేట: నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం చిన్నపొర్ల గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. భూతగదాలలో దాయదుల మధ్య ఘర్షణ చేలరేగింది. ఇరువర్గాలు పొలం దగ్గర కర్రలతో కొట్టుకున్నాయి. ఘర్షణలో గాయాపడ్డ చిన్నపొర్ల గ్రామానికి చెందిన గువ్వల సంజప్ప (28) మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత కొద్దికాలం దాయదుల మధ్య భూ తగాదాలు కొనసాగుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి

## -మంథని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన దుద్దిల్ల శ్రీను బాబు.

మంథని: క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని అందరూ సాధ్యమైనంత వరకు ఏదేని క్రీడలోనైనా రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకుడు దుద్ధిల్ల శ్రీను బాబు అన్నారు.

శుక్రవారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంథని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను దుద్దిళ్ళ శ్రీను బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి లు ముఖ్యఅతిదులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీనుబాబు మాట్లాడుతూ యువకులు క్రీడా రంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉందని అలాగే యువతి యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడా రంగంలో ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం క్రీడాకారులతో ముచ్చటించి టోర్నమెంట్లో పాల్గొంటున్న జట్టు సభ్యులందరికీ టి షర్టులను అందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, జిల్లా కిసాన్ సేల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్ , పోలు శివ ,అజీమ్ ఖాన్ , నూకల బానయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంటరి రాజు ,సందీప్,తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం తో రైతులకు ఆర్థికంగా మేలు

దేవనకొండ: మండల పరిధిలోని కప్పట్రాళ్ల యూనిట్ కప్పట్రాళ్ల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎఫ్ ఏ బుజ్జేశ్వరుడు సందర్శించారు. కప్పట్రాళ్ల గ్రామములో బంజరు భూములలో పంటల సాగు గురించి ఫీల్డ్ విజిట్ చేసారు. గ్రామంలో 25 రోజుల క్రితం వర్షం రాకముందు నవధాన్యాలు తీసుకుని పేలటైజేషన్ చేసి విత్తనాలు నాటడం జరిగింది. వేసినటువంటి విత్తనాలు వర్షాలకు బాగా మొల్లకాలు వచ్చాయి అని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్క రైతు చేసుకోవడం వలన ఆరోగ్యం ఆర్థికంగా మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరు పకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులకు తెలిపారు. బంజరు భూముల్లో కూడా పంట తీయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ రంగస్వామి ఎల్ వన్ హుస్సేన్ ఎల్ టు జంగం వీరశేఖర్ ఐసిఆర్పీలు రాముడు వీరాంజనేయులు సత్య నారాయణ సురేంద్ర కె. రాజేశ్వరమ్మ రైతులు పాల్గొన్నారు.

# మీడియా ఆదరణీయత కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## -మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి

మంథని: ఈ నెల 25 న నిర్వహించనున్న మీడియా ఆదరణీయత కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు, కార్యక్రమ వ్యవహారకర్త కొండేల మారుతి పిలుపునిచ్చారు. మంథని పట్టణంలోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో మీడియా ఆదరణీయత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండేల మారుతి మాట్లాడుతూ మంథని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి ప్రస్తుత పూర్వ పాత్రికేయులను ఆహ్వానిస్తున్నామని అన్నారు.. లోగడ దిన పత్రికలలో ప్రచురితమైన ప్రజా హోతోక్త వార్తల క్లిప్పింగ్ లను తమకు అందజేయాలని కోరారు.. అట్టి వాటిని ఫ్లెక్సీ ప్రింటింగ్ ద్వారా ప్రదర్శిస్తామని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో సంబందిత జర్నలిస్టులకు ప్రశంసపత్రాల వితరణ ఉంటుందని అన్నారు.. మీడియా వ్యవస్థ ను ఆదరించేవారంతా తమకు సహకరించాలని కోరారు. కార్యక్రమ నిర్వహాక భాధ్యులు తాటి బుచ్చన్న, రామాడుగు మారుతీరావు లు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖకు ఈడీ అధికారులు

హైదరాబాద్, గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ కేసులో ఆరుగురు అధికారులు అరెస్టు అయ్యారు. ఇప్పుడు ఈడీ జోక్యంతో ఇంకా ఎలాంటి పరిణామాలు జరుగుతాయో అన్న ఆసక్తి నెలకొంది. ఈడీ కేసు నమోదు చేసి 24 గంటలు కాకముందే తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చారు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు. గొర్రెల పంపిణీ స్కామ్‌లో కేంద్రంగా మారిన పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. ఇప్పటికే ఆ శాఖ అధికారులకు లేఖ రాసిన ఈడీ అధికారులు... పలు వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల పంపిణీలో అక్రమాలు జరిగినట్టు తేల్చింది. అవినీతి నిరోధక శాఖను రంగప్రవేశంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెయ్యికోట్లకు పైగా అవినీతి జరిగినట్టు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిఆరుగురు అధికారులను అరెస్టు చేశారు. ఏసీబీ దర్యాప్తు ఆధారంగా ఇందులో మనీలాండరింగ్ జరిగినట్టు నిర్ధారించుకున్న తర్వాత ఈడీ జోక్యం చేసుకొని కేసు నమోదు చేసింది. దీంతో ఇది ఎవరి మెడకు చుట్టుకుంటుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# టోర్నీ నుంచి వైదొలగడానికి వాళ్లే కారణం!- బాబర్ అజామ్



టీ20 వరల్డ్ కప్–2024లో తమ ప్రయాణాన్ని పాకిస్థాన్ విజయంతో ముగించింది. గత పొట్టి కప్‌లో రన్నరప్‌గా నిలిచిన పాకిస్థాన్ ఈసారి తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది.
అమెరికా చేతిలో అనూహ్య ఓటమి, భారత్‌తో జరిగిన పోరులో ఘోరపరాజయాన్ని చవిచూడటంతో సూపర్–8కు చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే తదుపరి దశకు తమ జట్టు క్వాలిఫై కాకపోవడానికి గల కారణాలను పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ వివరించాడు. ఆదివారం ఫ్లోరిడా వేదికగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 106 పరుగులు చేసింది. గారెత్ డెలానీ (31బీ 19 బంతుల్లో, 1 ఫోర్, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షాహిన్ అఫ్రిది (3/22) మూడు వికెట్లతో సత్తాచాటాడు. మహ్మద్ అమీర్ (2/11) రెండు వికెట్లు తీశాడు.
అనంతర ఛేదనలో పాకిస్థాన్ 18.5 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి టార్గెట్ అందుకుంది. అయితే పాకిస్థాన్ ఛేజింగ్ ఆసక్తికంగా సాగింది. ఓ దశలో పాక్ 52/2తో మెరుగైన స్థితిలో ఉన్న పాక్ అనూహ్యంగా 62/6తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ అబ్బాస్ అఫ్రిది (17బీ 21 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్), షాహిన్ అఫ్రిది (13 నాటౌట్‌బీ 5 బంతుల్లో, 2 సిక్సర్లు)తో కలిసి బాబర అజామ్ (32 నాటౌట్, 34 బంతుల్లో, 2 ఫోర్లు) కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఐర్లాండ్‌పై విజయానంతరం మాట్లాడుతూ బాబర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్యాటర్ల ఘోర వైఫల్యమే తమ కొంపముంచిందని పేర్కొన్నాడు." గొప్పగా ముగించాం. ఆదిలోనే ప్రత్యర్థి వికెట్లు తీశాం. అయితే బ్యాటింగ్‌లో పూర్తి సామర్థ్యంతో రాణించలేకపోయాం. వరుసగా వికెట్లు కోల్పోయాం. కానీ టెయిలెండర్ల సహకారంతో అంతిమంగా గెలిచాం. ఇక్కడి పరిస్థితులు మా బౌలర్లకు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. అమెరికా, భారత్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో బ్యాటింగ్ విభాగంలో తప్పిదాలు చేశాం"
"క్రమంగా వికెట్లు కోల్పోతుంటే జట్టు ఒత్తిడిలోకి వెళ్తుంటుంది. మా జట్టులో మంచి ప్లేయర్లు ఉన్నారు. ఇక మేం ఇంటికి వెళ్లి మా ప్రదర్శన గురించి సమీక్షించుకుంటాం. ఏ విభాగాల్లో పుంజుకోవాలో చూస్తాం. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లను ఘనంగా ముగించలేకపోయాం. ఓ జట్టుగా మేం విఫలమయ్యాం" అని బాబర్ అజామ్ అన్నాడు.

# సూపర్-8లో ఎవరి ప్రత్యర్థి ఎవరు?..
## ఏ వేదికపై ఎవరు తలపడుతారు?



బార్బడోస్: అమెరికా, వెస్టిండీస్ వేదికలు జరుగుతున్న టీ20 వరల్డ్‌కప్.. రెండో స్టేజ్‌కు చెందిన జట్ల వివరాలు ఖరారు అయ్యాయి. సూపర్–8 స్టేజ్‌లో ఏ జట్టు ఎవరితో ఆడుతుందో తేలిపోయింది.
ఎక్కడ ఆ మ్యాచ్‌లు జరుగుతాయి, ఏ రోజు ఆ మ్యాచ్ ఉంటుందో.. ఆ వివరాలను ఐసీసీ వెల్లడించింది. గ్రూప్ ఏ నుంచి ఇండియా, అమెరికా, గ్రూప్ బీ నుంచి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, గ్రూప్ సీ నుంచి ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్, గ్రూప్ డీ నుంచి సౌతాఫ్రికా, బంగ్లాదేశ్ జట్లు సూపర్–8 దశకు అర్హత సాధించాయి.
సూపర్–8 మ్యాచ్‌ల కోసం 8 జట్లను రెండు గ్రూపులగా విభజించారు. గ్రూప్ 1లో ఇండియా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ఉన్నాయి. ఇక గ్రూప్ 2లో వెస్టిండీస్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, అమెరికా జట్లు ఉన్నాయి. ప్రతి జట్టు ఈ గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. రెండు గ్రూపుల్లో టాప్ నిలిచే రెండు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.
జూన్ 19వ తేదీ నుంచి ఆంటిగ్వాలో సూపర్ 8 స్టేజ్ మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయి. అమెరికా, సౌతాఫ్రికా మధ్య ఫస్ట్ మ్యాచ్ ఉంది. అదే రోజు సెయింట్ లూసియాలో వెస్టిండీస్, ఇంగ్లండ్ తలపడుతాయి. జూన్ 20వ తేదీన బార్బడోస్‌లో ఇండియా, ఆఫ్ఘనిస్తాన్ మధ్య మ్యాచ్ ఉంటుంది. కరీబియన్ వేదికగా ఈ టోర్నీలో ఇండియా తన తొలి మ్యాచ్ ఆడనున్నది. జూన్ 22వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా రెండవ మ్యాచ్ ఆడనున్నది. ఇక జూన్ 24వ తేదీన ఆస్ట్రేలియాతో ఇండియా సూపర్8 స్టేజ్‌లో తన మూడవ మ్యాచ్ ఆడనున్నది.
ఆంటిగ్వా, బార్బడోస్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్ వేదికగా సూపర్ 8 దశలో మొత్తం 12 మ్యాచ్‌లు జరగనున్నాయి.

# శతక మంధాన!

- దక్షిణాఫ్రికాపై భారత్ ఘన విజయం
- రాణించిన ఆశా శోభన, దీప్తి శర్మ
- సఫారీ, భారత మహిళల తొలి వన్డే




బెంగళూర్: దక్షిణాఫ్రికా, భారత మహిళల తొలి వన్డేలో టీమ్ ఇండియా ఘన విజయం సాధించింది. సఫారీ అమ్మాయిలపై 143 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం నమోదు చేసింది. స్మృతీ మంధాన (117, 127 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) శతక గర్జన చేసింది. 12 ఫోర్లు, ఓ సిక్సర్‌తో చెలరేగిన మంధాన దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికారేసింది. దీప్తి శర్మ (37, 48 బంతుల్లో 3 ఫోర్లు), పూజ వస్త్రాకర్ (31, 42 బంతుల్లో 3 ఫోర్లు) లోయర్ ఆర్డర్‌లో కీలక ఇన్నింగ్స్‌లు నమోదు చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. యువ ఓపెనర్ షెఫాలీ వర్మ (7), హేమలత (12) సహా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (10), జెమీమా రొడ్రిగస్ (17), రిచా ఘోష్ (3) విఫలమయ్యారు. ఓ ఎండ్‌లో నిలబడిన స్మృతీ మంధాన ఇన్నింగ్స్‌కు ముందుకు నడిపించింది. మంధాన లోయర్ ఆర్డర్‌లో దీప్తి శర్మ, పూజ వస్త్రాకర్‌లు చక్కటి సహకారం అందించారు. సఫారీ బౌలర్లలో ఆయబోంగ (3/47), క్లాస్ (2/51) రాణించారు. ఇక భారీ ఛేదనలో దక్షిణాఫ్రికా అమ్మాయిలు చేతులెత్తేశారు. లెగ్ స్పిన్నర్ ఆశా శోభన (4/21) మాయజాలానికి దీప్తి శర్మ (2/10) సైతం తోడైంది. దీంతో 37.4 ఓవర్లలో 122 పరుగులకే దక్షిణాఫ్రికా ఆలౌటైంది. సఫారీ బ్యాటర్లలో సునె లస్ (33), మారిజానె కాప్ (24), జాఫ్టా (27 నాటౌట్) ఫర్వాలేదనిపించారు. భారత ఓపెనర్ స్మృతీ మంధాన 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1–0తో ముందంజ వేసింది. ఐసీసీ మహిళల చాంపియన్‌షిప్స్‌లో హర్మన్‌ప్రీత్ సేన రెండు పాయింట్లు సైతం ఖాతాలో వేసుకుంది.

# చరిత్ర సృష్టించిన బంగ్లా.. 17 ఏళ్ల టీ20 వరల్డ్ కప్ చరిత్రలో తొలి జట్టుగా రికార్డ్!



టీ20 వరల్డ్ కప్ 2024లో భాగంగా నేపాల్ తో జరిగిన మ్యాచ్ లో సంచలన విజయాన్ని సాధించింది బంగ్లాదేశ్. సెయింట్ లూసియా వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్ లో 21 పరుగుల తేడాతో గెలిచి.. సూపర్ 8కు అర్హత సాధించింది. ఇక ఈ విజయం ద్వారా 17 ఏళ్ల టీ20 వరల్డ్ కప్ చరిత్రలో సరికొత్త ఘనతను తన పేరిట లిఖించుకుంది బంగ్లాదేశ్. ఈ క్రమంలోనే ఈ రికార్డ్ సాధించిన తొలి టీమ్ గా నిలిచి.. ఔరా అనిపించింది. మరి 17 ఏళ్ల పొట్టి ప్రపంచ కప్ లో బంగ్లా సాధించిన ఆ రికార్డు ఏంటి? పూర్తి వివరాల్లోకి వెళితే.. టీ20 వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ సూపర్ 8కు చేరింది. కీలకమైన మ్యాచ్ లో నేపాల్ పై 21 రన్స్ తో గెలిచింది. ఇక ఈ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా 19.3 ఓవర్లలో 106 పరుగులకే ఆలౌట్ అయ్యింది. షకీబ్ 17 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. నేపాల్ బౌలర్లలో సోంపాల్, దీపేంద్ర సింగ్, రోహిత్ పౌడెల్, లామిచానే తలా రెండు వికెట్లు తీశారు. అనంతరం 107 పరుగుల స్వల్ప టార్గెట్ ను ఛేదించే క్రమంలో 19.2 ఓవర్లలో 85 పరుగులకే కుప్పకూలింది. జట్టులో కౌషల్ మల్లా 27 రన్స్ తో టాప్ స్కోరర్ గా నిలవగా.. పేసర్ తంజిమ్ హసన్ 4, ముస్తాఫిజుర్ రెహ్మాన్ 3 వికెట్లతో నేపాల్ పతనాన్ని శాసించారు.
ఇక ఈ విజయంతో 17 ఏళ్ల టీ20 వరల్డ్ కప్ చరిత్రను తిరగరాసింది. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి టీమ్ గా బంగ్లాదేశ్ రికార్డ్ నెలకొల్పింది. ఇంతకీ ఆ రికార్డ్ ఏంటంటే? వరల్డ్ కప్ చరిత్రలో అత్యల్ప స్కోర్ ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా చరిత్రకెక్కింది బంగ్లా టీమ్. 107 పరుగులను కాపాడుకుని ఈ ఘనత సాధించింది. ఇప్పటి వరకు ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉండేది. ఈ వరల్డ్ కప్ లోనే సౌతాఫ్రికా.. బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో 113 పరుగుల టార్గెట్ ను కాపాడుకుంది. ఈ రికార్డ్ ను తాజాగా బంగ్లానే బద్దలు కొట్టడం ఇక్కడ కొసమెరుపు. మరి 17 ఏళ్ల టీ20 ప్రపంచ కప్ చరిత్రలో బంగ్లాదేశ్ ఈ రికార్డ్ ను సృష్టించడంపై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

# బార్బడోస్‌లో అర్ధనగ్నంగా టీమిండియా ఆటగాళ్లు..



టీ20 వరల్డ్ కప్ 2024 గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత, టీమిండియా తదుపరి దశ అంటే సూపర్–8 మ్యాచ్‌ల కోసం బార్బడోస్ చేరుకుంది. అక్కడ ఆఫ్ఘనిస్థాన్‌తో సూపర్–8లో తన మొదటి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా ఆటగాళ్లు కూడా బిజీబిజీగా సిద్ధమవుతున్నారు. కానీ, అంతకు ముందు కనిపించిన వీడియో చూస్తే ఆశ్చర్యం కలిగించింది. చాలా మంది ఆటగాళ్లు బార్బడోస్ చేరుకున్న తర్వాత షర్టు లేకుండా అర్ధనగ్నంగా కనిపించారు.
బార్బడోస్‌లోని బీచ్‌లో షర్టులు లేకుండా భారత ఆటగాళ్లందరూ రెండు శిబిరాలుగా విడిపోయారు. ఆపై వారి మధ్య క్రికెట్‌తో సంబంధం లేని ఆటలో పోటీపడడం కనిపించింది. అంటే, భారత ఆటగాళ్లు బీచ్ వాలీబాల్ ఆడారన్నమాట. టీ20 ప్రపంచకప్‌నకు భారత ఆటగాళ్ల సన్నాహాలకు ఈ ఆటకు ఎలాంటి సంబంధం ఉండకపోవచ్చు. కానీ, వారికి క్రికెట్ నుంచి కొంత విరామం ఇవ్వాలనే కోణంలో ఇలా చేశారంట.

# ఆ రేప్ నిందితుడి ఖాతాలో 100 టీ20 వికెట్లు




బార్బడోస్: నేపాలీ క్రికెటర్, మాజీ కెప్టెన్ సందీప్ లమిచేన్ .. సోమవారం కొత్త చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో వంద వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు.
వరల్డ్‌కప్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసి అతను ఆ ఘనతను అందుకున్నాడు. 54వ టీ20 మ్యాచ్ ఆడిన అతను ఆ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20 క్రికెట్‌లో వంద వికెట్లు తీసిన స్పిన్ బౌలర్లలో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్ రషీద్ ఖాన్ ముందున్నాడు. అతను కేవలం 53 మ్యాచుల్లోనే ఆ రికార్డును తన పేరిట రాసుకున్నాడు.
రేప్ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొన్న లమిచేన్.. ఏడాది కాలం నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అయితే వరల్డ్‌కప్ టోర్నీలో అతను దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లోనే ఎంట్రీ ఇచ్చాడు. అత్యాచార కేసులో అతనికి 8 ఏళ్ల జైలుశిక్ష పడింది. ఏడాది కాలం నుంచి అంతర్జాతీయ మ్యాచ్‌లకు దూరంగా ఉన్న లమిచేన్.. కాఠ్మాండూలోని టీయూ గ్రౌండ్‌లో రెగ్యులర్‌గా శిక్షణ పొందుతున్నాడు.
అమెరికా వీసా రాకపోవడం వల్ల లమిచేన్ ప్రయాణం రెండు వారాలు ఆలస్యమైంది. వరల్డ్‌కప్ బృందంలోకి లమిచేన్‌ను తీసుకునే అవకాశం ఇవ్వాలని నేపాల్ జట్టు ఐసీసీని వేడుకున్నది. దీంతో చివరి రెండు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లను ఆడేందుకు లమిచేన్‌కు అనుమతి ఇచ్చారు. అమెరికా వీసా రావడంలో సహకరించిన నేపాల్ విదేశాంగ, క్రీడా, క్రికెట్ శాఖలకు ఆయన థ్యాంక్స్ తెలిపారు. ఇవాళ బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో నేపాల్ 21 రన్స్ తేడాతో విజయం సాధించి సూపర్ 8 స్టేజ్‌కు క్వాలిఫై అయ్యింది.

# వేగంగా దూసుకొచ్చిన బంతి.. తనను తాను కాపాడుకునే క్రమంలో..



టీ20 ప్రపంచ కప్ 2024లో ఉత్కంఠ మ్యాచ్‌ల మధ్య టీ20 బ్లాస్ట్ టోర్నమెంట్ ఇంగ్లాండ్‌లో జరుగుతోంది. టీ20 బ్లాస్ట్‌లో కూడా రోజురోజుకు ఉత్కంఠ రేకెత్తించే మ్యాచ్‌లు జరుగుతున్నాయి.
తాజాగా ఈ టోర్నీ నుంచి షాకింగ్ వీడియో ఒకటి బయటకు వచ్చింది. వీడియోలో, బౌలర్ తనను తాను రక్షించుకునే ప్రయత్నంలో ఆశ్చర్యకరమైన క్యాచ్‌ను తీసుకున్నాడు. ఈ క్యాచ్‌కి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది.
షాకింగ్ క్యాచ్ పట్టిన బౌలర్..
ఈ క్యాచ్‌కి సంబంధించిన వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో వైరల్ అవుతోంది. ఇది టి20 బ్లాస్ట్‌లో డర్హామ్, లంకేషైర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో చోటు చేసింది. ఈ మ్యాచ్‌లో, పాల్ కాగ్లిన్ బౌలింగ్ చేస్తున్నాడు. మాథ్యూ హర్ట్స్ స్ట్రైక్‌లో ఉన్నాడు. పాల్ కొగ్లిన్ వేసిన బంతిని ముందుకు షాట్ కొట్టాడు. బంతి స్ట్రెయిట్ బౌలర్ కోగ్లిన్ వైపు వేగంగా వెళుతోంది. దీంతో తగులుతుందేమోనని తనను తాను రక్షించుకునే క్రమంలో ఓ చేతిని ముందుకు పెట్టాడు.
కఫ్లిన్ తన చేతిని ముందుకు పెట్టినప్పుడు, బంతి అతని కుడి చేతిలో ఇరుక్కుపోయింది. దీంతో బ్యాట్స్‌మన్ క్యాచ్ ఔట్ అయ్యాడు. కఫ్లిన్ తీసుకున్న ఈ ప్రమాదకరమైన క్యాచ్‌ని చూసి స్టేడియంలో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారు. పాల్ కొగ్లిన్ ఇంత వేగంగా షాట్ పట్టాడంటే ఎవరూ నమ్మలేదు. కఫ్లిన్ క్యాచ్ గురించి సోషల్ మీడియాలో విపరీతంగా చర్చ నడుస్తోంది.
ఇక మ్యాచ్ గురించి చెప్పాలంటే డర్హామ్, లంకేషైర్ మధ్య జరిగిన మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగింది. ఈ మ్యాచ్‌లో డర్హామ్ 2 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన డర్హామ్ జట్టు 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది. డర్హామ్ తరపున గ్రాహం క్లార్క్ 57 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 87 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు.
219 పరుగుల ఛేదనలో లంకేషైర్ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ఈ మ్యాచ్‌లో డర్హామ్ స్కోరు కంటే 2 పరుగులు వెనుకబడి మ్యాచ్‌లో ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో కల్లమ్ పార్కిన్సన్ 4 ఓవర్లలో 31 పరుగులిచ్చి 3 భారీ వికెట్లు పడగొట్టాడు. అతను డర్హామ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

# వెస్టిండీస్‌లో టీమిండియా రికార్డులు.. గెలవాలంటే 11మంది చెమటోడ్చాల్సిందే..

సూపర్ 8 రౌండ్‌లో, టీమ్ ఇండియా ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాతో తలపడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెస్టిండీస్‌లో జరిగే ఈ మూడు మ్యాచ్‌ల్లో టీమిండియా రికార్డులపైనే అందరి దృష్టి ఉంది. జూన్ 20న బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో భారత్ తన మొదటి సూపర్ 8 మ్యాచ్ ఆడనుంది. ఈ స్టేడియంలో టీమిండియా ఇప్పటి వరకు 2 మ్యాచ్‌లు ఆడగా రెండింటిలోనూ ఓడిపోయింది. రోహిత్ శర్మ నాయకత్వంలో, టీ20 ప్రపంచకప్ 2024లో టీమ్ ఇండియా అజేయమైన జట్టుగా సూపర్ 8 రౌండ్‌లోకి ప్రవేశించింది. లీగ్ రౌండ్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన భారత్.. ఇప్పుడు వెస్టిండీస్ గడ్డపై తన విజయ పరంపరను కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నిజానికి, లీగ్ రౌండ్‌లోని అన్ని మ్యాచ్‌లను టీమ్ ఇండియా అమెరికాలో ఆడింది. ఇప్పుడు సూపర్ 8 రౌండ్‌లోని అన్ని మ్యాచ్‌లు వెస్టిండీస్‌లో జరుగుతున్నాయి. దీని కోసం రోహిత్ సేన వెస్టిండీస్‌కు వెళ్లింది. అమెరికాలో జరిగిన మ్యాచ్‌లన్నీ చాలా మంది టీమ్ ఇండియా ఆటగాళ్లకు అరంగేట్రం మ్యాచ్‌లే. అలాగే, భారత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు కూడా అమెరికా పిచ్‌లపై పరుగులు చేయలేకపోయారు. అయితే, చాలా మంది భారత ఆటగాళ్లు వెస్టిండీస్ పిచ్‌పై మ్యాచ్‌లు ఆడారు. టీం ఇండియా కూడా ఇక్కడ చాలా మ్యాచ్‌లు ఆడింది. సూపర్ 8 రౌండ్‌లో, టీమ్ ఇండియా ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాతో తలపడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వెస్టిండీస్‌లో జరిగే ఈ మూడు మ్యాచ్‌ల్లో టీమిండియా రికార్డులపైనే అందరి దృష్టి ఉంది. జూన్ 20న బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో భారత్ తన మొదటి సూపర్ 8 మ్యాచ్ ఆడనుంది. ఈ స్టేడియంలో టీమిండియా ఇప్పటి వరకు 2 మ్యాచ్‌లు ఆడగా రెండింటిలోనూ ఓడిపోయింది. 2010లో తొలి మ్యాచ్ ఆడిన భారత్, ఆస్ట్రేలియాపై 49 పరుగుల తేడాతో ఓడిపోయింది. రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో 14 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఆ తర్వాత జూన్ 22న ఆంటిగ్వాలోని సర్ వివియన్ రిచర్డ్స్ స్టేడియంలో భారత జట్టు రెండో మ్యాచ్ ఆడాల్సి ఉంది. టీమ్ ఇండియా తొలిసారిగా ఇక్కడ టీ20 ఇంటర్నేషనల్ ఆడేందుకు సిద్ధమైంది. అంటే, ఇంతకు ముందు ఈ మైదానంలో భారత్ ఏ మ్యాచ్ ఆడలేదు. సెయింట్ లూసియాలోని డారెన్ సామీ నేషనల్ క్రికెట్ స్టేడియంలో జూన్ 24న ఆస్ట్రేలియాతో టీమిండియా మూడో మ్యాచ్ ఆడనుంది. ఈ మైదానంలో భారత జట్టు ఇప్పటి వరకు మూడు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడగా, రెండు గెలిచి, ఒకదానిలో ఓడిపోయింది.

# రన్స్ తేడాతో శ్రీలంక విజయం

సెయింట్ లూసియా: టీ20 వరల్డ్‌కప్‌లో శ్రీలంక భారీ విజయాన్ని నమోదు చేసింది. 83 రన్స్ తేడాతో ఆ జట్టు నెదర్లాండ్స్‌పై గెలుపొందింది. గ్రూప్ డీలో భాగంగా ఇవాళ జరిగిన మ్యాచ్‌లో..
శ్రీలంక తొలుత బ్యాటింగ్ చేసి 201 రన్స్ చేసింది. లంక ఇన్నింగ్స్‌లో మాథ్యూస్ 15 బంతుల్లో 30, హసరంగ 10 బంతుల్లో 20 రన్స్ చేశారు. చరిత్ అసలంక శరవేగంగా 21 బంతుల్లో 46 రన్స్ చేసి లంకకు భారీ స్కోర్‌ను అందించాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అసలంక తన ఇన్నింగ్స్‌లో అయిదు సిక్సర్లు బాదాడు. ఓపెనర్ మెండిస్ కూడా 46 రన్స్ చేశాడు. 202 రన్స్ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ కేవలం 118 పరుగులకు ఆలౌటైంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**